10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# చంద్రబాబుకు స్వాగతం పలికిన ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 20**

ఇది మంచి ప్రభుత్వంంజ కార్యక్రమంలో పాల్గొనేందుకు సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్వాగతం పలికారు. వంద రోజులలో ప్రజారంజక పరిపాలన అందించిన చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.

# రచ్చకెక్కిన వాటర్ ట్యాంకర్ల రాజకీయం





ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి, పోలీసు ఉన్నతాదికారులకు ,ఎరిక్షన్ బాబు,ఎస్సైలపై ఫిర్యాదులు చేసిన రమణారెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఫ్లెక్సిల చించిన ఎరిక్షన్ బాబు వర్గం

పోతిరెడ్డి రమణారెడ్డి పై రాజకీయ వేదింపులు, పోలీసులతో బెదిరింపులు

పోతిరెడ్డి ఇంటిపై పోలీసులు దాడిచేసి లాఠీలు జులిపించారని ఎస్పి,డియస్పికి ఫిర్యాదులు

ఇన్ చార్జి ఎరిక్షన్ బాబు కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని, పోతిరెడ్డి రమణారెడ్డి ఆగ్రహం

తారస్థాయిలో తెలుగుదేశంలోని రెండు వర్గాల వర్గపోరు -మంచినీటి ట్యాంకర్లలో విషప్రయోగం చేసారని ఫిర్యాదు చేసిన ,పోలీసులు పట్టించుకోలేదని సాక్షులను పోలీసులు కొట్టారని మండిపాటు

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న పోతిరెడ్డి రమణారెడ్డి





**(ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్20:)**

గ్రామ ప్రజల దాహార్తి తీర్చడేమే ఆ తెలుగుతమ్ముడి పాలిట శాపమయ్యింది, నువ్వు తెలుగుదేశం పార్టీవాడివి అయిన నీళ్ళ ట్యాంకర్ పెట్టడానికి వీలులేదని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జీ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి...చివరకు ఆ నాయకుడిని పోలీసుస్టేషన్ కు పిలిపించి ట్యాంకర్ ఆపివేయాలంటు వార్నింగ్ కూడా ఇప్పించారు. టిడిపి నాయకుడు పోతిరెడ్డి రమణారెడ్డి నీళ్ళట్యాంకర్ విషయంలో రాజీపడకపోయేసరికి గూడూరిఎరిక్షన్ బాబు వర్గం ఆ ట్యాంకర్లో పురుగుమందు కలిపి విషప్రయోగం చేసారు. ఈ సంఘటనపై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్లో పిర్యాధు చేసిన సాక్ష్యం లేదని కేసు నమోదుచేయలేదు, చివరికి నీళ్ళట్యాంకర్లో పురుగుల మందు కలపడం తాము చూసామని వెళ్ళిన వారిని సైతం పోలీసులు బెదిరించడం తో మండలంలోని మురారిపల్లి గ్రామప్రజలు ఆందోళనకు గురిఅయ్యారు. స్వంత నిధులతో నీళ్ళు ట్యాంకర్ పెట్టినందుకు పోలీసుల చేతిలో లాఠి దెబ్బలు తినకతప్పని దుస్దితి తెలుగుదేశం నాయకుడికి నెలకొంది. మండలంలోని మురారిపల్లి గ్రామంలోని తెలుగుదేశం పార్టిలో రగిలిన నీళ్ళ ట్యాంకర్ రాజకీయం రాష్టృవ్యాపితంగా చర్చాంశనీయం మారింది.

**ఇన్ చార్జీ ఎరిక్షన్ బాబే పోలీసులతో బెదిరించి,మమ్మల్ని లాఠిలతో కొట్టించాడు...:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం కోసం జెండామోసిన తనను లాఠీలతో కొట్టించడం న్యాయమా అంటు పోతిరెడ్డి రమణారెడ్డి ఆవేధన వ్యక్తం చేసాడు. ప్రజల దాహార్తి తీర్చేందుకు గూడూరి ఎరిక్షన్ బాబును 12 సార్లు అడిగిన స్పందించకపోతే తన స్వంత నిధులతో నీళ్ళట్యాంకర్ పెడితే స్టేషన్ కుపిలిపించి ట్యాంకర్ తీసేయమని బెదిరించారని,తాను ససేమిరా అనేసరికి నా ఇంటిపై పోలీసులతో దాడి చేయించి లాఠిలతో కొట్టారని పోతిరెడ్డిరమణారెడ్డి వివరించాడు.

**ఎస్సై చౌడయ్య పై చర్య తీసుకోవాలి....:** తాను తెలుగుదేశం పార్టి నాయకుడిగా పార్టిలో పని చేస్తు ,ప్రజలకోసం నీళ్ళట్యాంకర్ ఏర్పాటుచేస్తే యస్సై చౌడయ్య పోలీసుస్టేషన్ కు పిలిచి బెదిరించడం ఏమిటని పోతిరెడ్డి రమణారెడ్డి వివరించారు.నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు మాటలకు జీ హుజూర్ అంటు ,రాత్రి మా గ్రామంలోని మా ఇంటికి వచ్చి లాఠీలతో కొట్టడం.. పోలీసు శాఖపై ఉన్న నమ్మకం పోతుందని పోతిరెడ్డి రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసాడు. ఎరిక్షన్ బాబు ప్రోద్భలంతో ఎస్సై చౌడయ్య, పోతిరెడ్డిరమణారెడ్డి అను నన్ను... ట్యాంకర్లో పురుగుల మందు కలపడం చూసిన సాక్షి చెన్నరెడ్డిని విచక్షణరాహిత్యంగా కొట్టాడని, తాను ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పోందుతున్నానని,ఈ విషయంపై పోలీసు ఉన్నతాదికారులకు ఫిర్యాదు చేసానని తెలిపారు.

**మన్నే రవీంద్ర ఫోటోనే కారణమా...:** మురారిపల్లి గ్రామంలో పోతిరెడ్డి రమణారెడ్డి పెట్టిన నీళ్ళట్యాంకర్ పై, మాజి జిల్లాపరిషత్ వైస్ చైర్మేన్ మన్నే రవీంద్ర ఫోటో ఉండటమే కారణంగా కనపడుతుంది.నియోజకవర్గంలో డాక్టర్ వర్గం,ఎరిక్షన్ బాబు వర్గంగా వర్గ రాజకీయం జరుగుతున్న నేపథ్యంలో,ట్యాంకర్ పై ఎరిక్షన్ బాబు ఫోటో లేకుండా,మన్నే రవీంద్ర ఫోటొ ఉండటంతొ నీళ్ళ ట్యాంకర్ వ్యవహారం వివాదాస్పదంగా మారి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎరిక్షన్ బాబు తీరుపై చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లోకేష్ లకు ఫిర్యాధులు చేస్తున్నానని,త్వరలో వారిని కలిసి పార్టి ప్రక్షాశన కోరుతామని పోతిరెడ్డి రమణారెడ్డి తెలిపారు.



## ఎట్టకేలకు కోమలి చెరువుకి మోక్షం

దాదాపు5 సంవత్సరాలు పాటు కనీస మరమ్మతులు లేకుండా ఉన్న దుస్థితి

గ్రామ ప్రజల అవసరాలను గుర్తించిన బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ

వర్మ ఆదేశించారు... కిషోర్ ఆచరిస్తున్నారు

గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీడీపీ నాయకులు కలకోట కిషోర్ రెడ్డి



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 20:**

కోమలి గ్రామంలో గత ప్రభుత్వం చూసిన చిన్న చూపుకి మంచి నీటి చెరువు తూటి కడ తో పూర్తిగా నిండిపోయి కనీస నీరు నిల్వ ఉండటానికి కరువైంది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆ గ్రామ నాయకులు కిషోర్ రెడ్డి శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర దృష్టికి తీసుకువెళ్లటం తో ఈ రోజు ఆ చెరువుకు మోక్షం లభించింది. అబివృద్ది అంటే ఎలా ఉంటుందో నేను చేసి చూపుతా అని మాట ఇచ్చిన వర్మ ప్రధామంలో కోమలి గ్రామ చెరువు శుభ్రం చేసి ప్రజలకు త్రాగునీరు అందించే ఏర్పాట్లు చకచకా చేస్తున్నారు. అనుకున్నది తడవుగా వర్మ ఆ గ్రామ నాయకుడు కిషోర్ రెడ్డి ని చెరువు శుభ్రం చేయమనటం తో వెంటనే ఆ పనులు ప్రారంభించి గ్రామస్తుల మన్ననలు పొందితున్నారు. ఇంత కాలం మరుగున పడిన చెరువును మరల నూతనంగా తయారు చేస్తుండటం ఇక కల అని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చెరువు మరమ్మత్తులు కోసం ఎంత వెచ్చించిన ఫలితం సూణ్యం అని ప్రజలు ఆ గ్రామంలో మాట్లాడుకుంటున్నారు. తన రాజకీయ గురువు వేగేసిన మాట తో ముందుకొచ్చి చెరువు పనులు చేస్తున్న కిషోర్ను గ్రామస్తులు అభినందనలు తెలువుతున్నారు. ఇప్పటి వరకు మాటల నాయకులని చూసాం కానీ ఇప్పుడు చేతల నాయకుడిని చూస్తున్నాం అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గుంతల మయమైన త్రిపురాంతకం, యర్రగొండపాలెం రోడ్డు

గత నెలలో గుంతల వలన జరిగిన ప్రమాదం లో వ్యక్తి మృతి

గత పది సంవత్సరాల నుండి పట్టించుకోని ప్రభుత్వాలు,అదికారులు

కనీసం కూటమి ప్రభుత్వం లోనైన రోడ్డు కు మోక్షం కలుగుతుందేమోని ప్రజల ఆశా




**పెన్ పవర్ త్రిపురాంతకం సెప్టెంబర్ 20**

త్రిపురాంతకం నుంచి యర్రగొండపాలెం వెళ్లే రహదారి గుంతల మయంగా మారింది. ఈరోడ్డుపై రాత్రిపూట వెళ్లేటప్పుడు గుంతలు ఉండడం వల్ల ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయాందోళనతో వాహనాలు నడపాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించి వెంటనే త్రిపురాంతకం యర్రగొండపాలెం రోడ్డును మరమ్మత్తు చేయాలని ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. రోడ్డుకు ఇరువైపుల ముళ్ళకంపా విస్తరంగా పెరగటం వలన మోటార్ సైకిల్ వాహన దారుల కళ్ళకు తగలటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రిపురాంతకం యర్రగొండపాలెం రహదారిని బాగు చేయని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజలు హెచ్చరించారు.

## నకిలీ అధికారులతో బెదిరించి దందా చేస్తున్న మద్దిపాడు ఈవోపీఆర్డి రఘు బాబు






**మద్దిపాడు మండలం దొడ్డవరం పెన్ పవర్ సెప్టెంబర్ 20**

మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామంలో నిధులు దారి మళ్ళీ ఇచ్చారు అనే ఆరోపణలు భాగంగా ఎంక్వయిరీ ఆఫీసర్గా మద్దిపాడు ఈవో పి ఆర్ డి రఘుబాబును నియమించారు దీనిలో భాగంగా ఒక పంచాయతీ సెక్రెటరీ సస్పెండ్ చేయించారు పంచాయతీ సర్పంచి యొక్క చెక్ పవర్ రద్దు చేయించారూ పూర్తిగా ఏకపక్షంగా ఎంక్వైరీ జరిపించి తప్పుడు రిపోర్టును అందించారు ఎంక్వైరీ లో భాగంగా గతంలో పనిచేసిన పంచాయతీ సెక్రెటరీ అయినటువంటి జానీ భాషని తన ఇంటికి పిలిపించుకొని సర్పంచ్ని ఎలాగైనా చెక్కుపోవరు రద్దు చేయాలని దగ్గర సలహా తీసుకొని ఏకపక్ష నిర్ణయాలతో అసలు ఎంక్వయిరీయే పూర్తిగా చేయకుండా సర్పంచి చెక్కుపోరు రద్దుచేయించినాడు పంచాయతీ నీటి పన్నుల్లోని వసువులకు సంబంధించి సర్పంచికి అసలు ఎలాంటి సంబంధం ఉండదు ఆ రికార్డులు ఆ వసూళ్లు అంతా సెక్రటరీ చూసుకుంటారు కానీ సర్పంచ్ కి ఈ విషయంలో ఎలాంటి ప్రమేయం ఉండదు సర్పంచికి ఓన్లీ డిపాజిట్ ఎకౌంట్కి డిపాజిట్ చేసిన డబ్బులు డ్రా చేసే విషయంలోనూ మాత్రమే ప్రమేయం ఉంటుంది ఎంక్వయిరీ లో భాగంగా సర్పంచ్ కి కాన్ఫరెన్స్లో ఫోన్ కలిపి ఏసీబీ డీఎస్పీ లైన్ లో ఉన్నారు మాట్లాడండి అని చెప్పి ఈవో పి ఆర్ డి ఆ నకిలీ ఏసీబీ డీఎస్పీ తో మాట్లాడించి లంచ్ డిమాండ్ చేశారు కానీ సర్పంచి నా ప్రమేయం ఏమీ లేదు దీంట్లో నా తప్పు ఏమి లేదు నేను ఎందుకు ఇవ్వాలని ప్రతికటించారు కానీ అప్పటి పంచాయతీ సెక్రెటరీ జానీ భాషా కూడా సేమ్ ఇలాగే కాన్ఫరెన్స్ కలిపి యు ఈవో పి ఆర్ డి ఆ నగిలి ఏసీబీ డిఎస్పీ తో మాట్లాడించి 3 లక్షల రూపాయలు ఇస్తే నిన్ను సేవ్ చేస్తాను అని చెప్పి అతనితో బేరం కుదుర్చుకొని 1,50,000 ఫైనల్ చేసుకొని 50 వేల రూపాయలు తక్షణమే ఫోన్ పే చేయించుకొని మిగతా లక్ష రూపాయలు రేపు పొద్దున చేయమని చెప్పి ఈ కథనంతా అతని ఫోన్ లైన్ లో నుండి నడిపించారు ఈవోపీఆర్డి అయినటువంటి రఘు బాబు ఇలా చాలామంది పంచాయతి సెక్రటరీ సర్పంచుల్ని ప్రోలోబాలు గురిచేస్తూ ఫేక్ అధికారులను లైన్ లోకి తీసుకొని డబ్బులు వసూలు చేస్తున్నారు ఇంకా మీకు లక్ష రూపాయలు మిగిలిచ్చాం కదా మేము అని మమ్మల్ని కించపరుస్తూ మాట్లాడుతున్నాడు ఈ విషయంపై తక్షణమే పై అధికారులు అలాంటి అవినీతిపరుడైన ఈఓపిఆర్ఆటి గారి మీద తక్షణమే చర్యలు తీసుకొని క్రమశిక్షణ చర్యలు తీసుకొని అతనే శిక్షారుడుగా చేయమని బాధితులమైన మేము కోరుచున్నాము.

## ఇసుక కొరతతో నిలిచిపోయిన భవన నిర్మాణాలు


ఉపాధి లేక ఇళ్లకు పరిమితమైన భవన నిర్మాణ కార్మికులు.

గిరాకి లేక మూతపడిన సిమెంటు ఇనుము షాపులు.

కొనేవారు లేక నష్టాల ఊబిలో ఇటుక బట్టీల నిర్వహకులు.

ఇసుక కృత్రిమ కొరత సృష్టించి లాభాలు గడిస్తున్న అక్రమార్కులు.





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబరు 20**

ఇసుక కొరతతో కొమరోలు మండలంలో గత మూడు మాసాలుగా భవన నిర్మాణాలు పూర్తిగా నిలిచిపోయాయి .దీనితో భవన నిర్మాణ కార్మికులైన తాపీ మేస్త్రీలు, పెయింటర్లు, ఎలక్ట్రిషియన్లు, రాడ్ బిల్డర్లు, ఫ్లంబింగ్ కార్మికులు ,కార్పెంటర్లు, పిఓపి కార్మికులు తదితరులు ఉపాధి కోల్పోయి ఇండ్లకు పరిమితమై కూర్చోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టి ఇసుకను చౌకగా అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఎన్నికల ముందు టిడిపి నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు .అదే విధానం అమలు జరుగుతుందని భవన నిర్మాణాల యజమానులు, కార్మి కులు ఆశగా ఎదురు చూశారు.అయితే గత మూడు మాసాలుగా ఇసుక కొరత తీవ్ర రూపం దాల్చింది.దీనితో కొత్త భవనాల నిర్మాణాల పరిస్థితి ఎలా ఉన్నా, కొంత నిర్మాణం జరిగిన భవన నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.సిమెంటు, ఇనుము, ఇటుక సమృద్ధి గా లభిస్తున్నప్పటికీ అతి ముఖ్యమైన ఇసుక దొరకకపోవడంతో కష్టాలు ఏర్పడ్డాయి. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కొమరోలు ట్రాక్టర్ ఇసుక 3000 నుంచి 3500 వరకు లభించేది .ఇక లారీ ఇసుక టన్నుల ఆధారంగా 15 నుంచి 20 వేల వరకు దొరికేది. అయితే గత మూడు మాసాలుగా ఇసుక కొరత ఏర్పడింది. దీనితో కొమరోలులో ఇసుక లభించడం బంగారం అయిపోయింది పిడికెడు ఇసుక కూడా దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయి. గత నెల రోజుల వరకు అక్కడక్కడ నిలువ ఉన్న ఇసుకను ఇసుక వ్యాపారస్తులు ట్రాక్టర్ 7000 నుంచి 8 వేల వరకు కూడా విక్రయించి జేబులు నింపుకున్నారు. ఇసుక కొరత కారణంగా భవన నిర్మాణాలు పూర్తిగా నిలిచిపోయాయి .దీనితో భవన నిర్మాణ కార్మికులందరూ ఉపాధి లేక ఇండ్లకు పరిమితమై కూర్చోవలసిన పరిస్థితి ఏర్పడ్డాయి. కొనేవారు లేక సిమెంటు షాపులు, ఇనుము వ్యాపార సంస్థలు దాదాపుగా మూతపడ్డాయి. గిరాకీ లేకపోవడంతో ఇటుకల బట్టి ల వ్యాపారస్తులు నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. అయితే కొందరు ఇసుక వ్యాపారస్తులు రహస్యంగా మారుమూల ప్రాంతాలలో ఇసుక నిల్వలు ఉంచి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లుగా కొందరు చెబుతున్నారు. ఉన్న మతి పోయింది మందమతి అన్నట్లుగా ధర ఎక్కువైనప్పటికీ ఇసుక సమృద్ధిగా దొరికే రోజులు పోయి ఉచిత ఇసుక సరళీకృతం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రవాణాను నిలిపివేయడంతో లక్షల రూపాయల పెట్టుబడులతో నిర్మించుకుంటున్న భవనాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయని పలువురు భవనిర్మాణాల యజమానులు ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక పాలసీని సత్వరమే ప్రవేశపెట్టి ఇసుక సరఫరాను సరళీకృతం చేసి తమను ఆదుకోవాలని భవన నిర్మాణ యజమానులు భవన నిర్మాణ కార్మికులు కోరుతున్నారు.

## అన్న క్యాంటీన్ కు భారీగా విరాళాలు అందించిన దాతలు







**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ నిర్వహణకు ఎన్డీయే కూటమి కార్యకర్తలు భారీగా విరాళాలు అందజేశారు.. గిద్దలూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్ ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి ఎన్డీఏ కూటమి కార్యకర్తలు 1,70,000/- విలువ చేసే చెక్కులను అన్న కాంటీన్ నిర్వహణకు అందజేశారు.. అన్న క్యాంటీన్ నిర్వహణకు విరాళాలు అందించిన వారిని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు..

## ఇరిగినేనికి ఘనంగా నివాళులర్పించిన దారపనేని



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 20**

కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఇరిగినేని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజకీయాల్లో మాట తప్పని, మడమతిప్పని మహానేతగా, అనునిత్యం ప్రజలతో, ప్రజల మధ్యనే రాజకీయ ప్రస్థానం కొనసాగించారని, మచ్చలేని రాజకీయ నాయకుడిగా, కనిగిరి ప్రజల గుండెచప్పుడు ఇరిగినేని తిరుపతి నాయుడు అని, ఇరిగినేని సేవలు చిరస్మరణీయమని దారపనిని చంద్రశేఖర్ పేర్కొన్నారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య అండ్ బ్రదర్స్, నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, గుర్రం రామ సుబ్బారావు, చెనికల నాగేశ్వరరావు, మానం మల్లికార్జునరావు పెద్దాయనకు ఘనంగా నివాళులర్పించారు.

## రైల్వే భద్రతా ఉత్సవాల సందర్భంగా సిబ్బందికి సన్మానం

**బీజేపీ పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి**



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

రైల్వే భద్రతావారోత్సవాలను పురస్కరించుకుని గిద్దలూరు రైల్వే స్టేషన్లలో ని భద్రతా సిబ్బందిని బిజెపి నాయకులు శుక్రవారంనాడు గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో గిద్దలూరు రైల్వే స్టేషన్ లో స్టేషన్ ఏస్ ఐ కె పిచ్చిరెడ్డి నీ ఘనంగాసన్మానించారు ప్రతినిత్యం కొన్ని లక్షల మంది ప్రయాణికులు రైల్వే ల ద్వారా తమ గమ్య స్థానాలకు వెళుతున్నారు వారికి ఎటువంటి అభద్రత భావం కలగ కుండా వారికి ధైర్యం కల్పించడం లో భద్రతా సిబ్బంది ముఖ్య పాత్ర పోషించడం ఎంతో గర్వ కారణమన్నారు వారి సేవలను గుర్తించి వారిని సన్మానించడం మనకర్తవ్యం అని ఈ వారోత్సవాల సందర్భంగా భద్రతా సిబ్బందిని సత్కరించటం ఎంతో గర్వంగా ఉందని పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఓ బి సి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రము,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,బీజేపీ యువ నాయకులు కృష్ణ ,టీడీపీ నాయకులు లకుమారపు శ్రీను . రైల్వే సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ అల్తాఫ్ హుస్సేన్,కానిస్టేబుల్స్ శేషయ్య,సాంబశివ రావు,రసూల్ పాల్గొన్నారు.

## ఎస్.ఐ ను మర్యాదపూర్వకంగా కలసిన మండల జనసేన నాయకులు

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 20**

గుడ్లూరు పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా వచ్చిన ఎస్సై వీ.వెంకట్రావును గుడ్లూరు మండల జనసేన నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై ను కలసిన వారిలో మొగిలి శెట్టి రాజా, గోచిపోతల విజయ్ కుమార్, సన్నిశెట్టి గిరిబాబు, అక్కిలిగుంట రంగసాయి, కొలకలూరి ఆమోస్, కొట్టే పుల్లయ్య, మహేంద్ర తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




# పంచాయతీలు బలంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

## - రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్













**పెన్ పవర్, సెప్టెంబర్ 20, అద్దంకి**

పంచాయతీలు బలంగా ఉంటేనే గ్రామాలు, జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం శుక్రవారం నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలోని మిన్నేకల్లు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ముఖ్య అతిధులు గా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వినతి పత్రాల ద్వారా కొందరు తమ సమస్యలను విన్నవించగా, మరి కొందరు మా ఇబ్బందులను తొలగించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను అభ్యర్థించడంతో తక్షణమే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి రవికుమార్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు.గ్రామీణ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని బలోపేతం చేసి అభివృద్ధికి బాటలు వేస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. వందరోజుల పాలనను దిగ్విజయంగా ముగించుకుని అభివృద్ధివైపు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు. ప్రజలలోకి వెళ్లాలి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు అన్ని గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలు వారం రోజులు పాటు నిర్వహించటం జరుగుతాయన్నారు. రాష్ట్రంలో 40 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని ప్రకటించారు. అధికారంలోకి రాగానే పింఛన్ సొమ్ము మూడు వేల రూపాయల నుండి నాలుగు వేల రూపాయలకు పెంచడం, దివ్యాంగులకైతే రెండింతలు చేసి రూ.6,000లు ఇవ్వడం శుభ పరిణామం అని మంత్రి రవికుమార్ అన్నారు. భూములకు భద్రతలేక, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. వంద రోజుల్లోనే 16,437 డిఎస్సి పోస్టుల విడుదల చేశాం, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. కేవలం ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ల ద్వారా టిఫిను, భోజనం అందిస్తున్నామని ఆయన తెలిపారు. పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో అమ్మ క్యాంటీన్లను మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత ప్రారంభించారని అతి తక్కువ ధరకే పేదలకు పట్టెడన్నం పెట్టే మంచి కార్యక్రమాన్ని తదుపరి వచ్చిన ప్రభుత్వం చక్కగా కొనసాగిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి స్టాలిన్ మంచి నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు ఉపయోగపడే పనులనే ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. పొదుపు సంఘాల మహిళలకు 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలోని పలు ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకోవడంతో 10 రోజులు బస్సులోనే ఉండి ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూశారన్నారు. విపత్తు ప్రభావాన్ని తగ్గిస్తూ సహాయక చర్యలు అందించడంలో కృతార్థులయ్యారన్నారు. అలాగే వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ నిరంతరాయంగా ఇస్తామన్నారు. మిన్నేకల్లు గ్రామానికి అభివృద్ధి పనులకై 4.20 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. ఉపాధి హామీ పథకం కింద రహదారులు, మురికి కాల్వలు నిర్మిస్తామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని, రాజీ పడరాదని మంత్రి రవికుమార్ అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజులలో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. సంకల్పం, చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే అనేక విజయాలు సాధిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మెగా డి ఎస్ సి విడుదల చేయడం, పింఛన్లను ప్రభుత్వం సమర్ధంగా పంపిణీ చేసిందన్నారు. భారీ వర్షాలు, గోదావరి, కృష్ణా నది వరదలతో గ్రామాలలోని వందల ఇల్లు జలదిగ్బంధంలో చిక్కుకుంటే సీఎం పది రోజులు బస్సులోనే ఉండి యంత్రాంగానికి స్ఫూర్తినిచ్చారన్నారు. ప్రకృతి విపత్తు ప్రభావాన్ని తగ్గించి యంత్రాంగం సమర్ధవంతంగా పని చేసిందని మంత్రి రవికుమార్ వివరించారు. వరదల్లో చిక్కుకున్నప్పటికీ ప్రజలకు ఎలాంటి ప్రాణ హాని లేకుండా, అంటు వ్యాధులు ప్రబలకుండా 24 గ్రామాలకు తక్షణమే విద్యుత్ పునరుద్ధరణ చేయటం జరిగిందన్నారు. ఐదు గంటల్లోనే తాత్కాలిక రహదారులను పునరుద్ధరించామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు . ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా యంత్రాంగం పరిపాలనలో నిమగ్నమయిందని చెప్పారు. అద్దంకి నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కొరకు ప్రతి సోమవారం ఒక మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించాలని ఆర్డీవో ను ఆదేశించారు. ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ప్రభుత్వం నుంచి ఉపాధి హామీ పథకం కింద 15 వేలు నగదు అందజేస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లాలో 30 వేల మంది నిరాశ్రయులైతే సహాయక చర్యలు అందించడంలో వెనుకాడ లేదని తెలిపారు .ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి, ఎండిఓ లక్ష్మీదేవి, మండల ప్రత్యేక అధికారి రమేష్ బాబు, ఎంపీపీ యలమంద, సర్పంచ్ ఎం గోవిందమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబును కలిసిన

# కేంద్ర రైల్వే బోర్డు మాజీ సభ్యులు నియాజీ

## సీఎంకు పలు సమస్యలు వివరించిన నియాజి





**పెన్ పవర స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 20**

ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబును బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన కేంద్ర రైల్వే బోర్డు మాజీ సభ్యులు మోసిన్ నియాజి కలిశారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను సీఎంకు వివరించారు. బాపట్ల నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తుఫాను ప్రభావంతో నియోజకవర్గంలో వేలాది ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని సీఎంను కోరారు. నియోజకవర్గంలోని పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసేలా చూడాలని కోరారు. తుఫాన్ , వరదల కారణంగా తీవ్ర నష్టం చవి చూడాల్సిన వచ్చిందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు సహకారం అందించాలని కోరారు. విజయవాడలోని 64 వ డివిజన్ లో వరద ప్రభావిత ప్రాంతంలోని గృహాలను సందర్శించి వారికి ఆహార పొట్లాలను అందించి తన వంతు సహకారం అందించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు కు తెలియజేశారు. కష్టకాలంలో పార్టీ తరఫున ఆదుకునేందుకు ముందుకు వచ్చిన నియాజీని ప్రత్యేకంగా అభినందించారు అనంతరం రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఫరూఖ్ ను కలిసి మైనార్టీలకు సంబంధించిన పలు రకాల సమస్యల గురించి చర్చించారు పార్టీ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఫరూఖ్ కు వివరించారు. పార్టీ కోసం పార్టీ తరఫున ప్రజల కోసం కష్టపడిన వారిని తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మరువదని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు తెలుగుదేశం పార్టీ దోహదపడుతుందని మైనార్టీ మంత్రి ఫరూక్ నియోజకవర్గం హామీ ఇచ్చారు.

## నేడు గుడ్లూరులో "ఇది మంచి ప్రభుత్వం" ప్రజావేదిక

**ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే ఐఎన్ఆర్**

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 20**



మండల కేంద్రమైన గుడ్లూరులో మెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నేడు "ఇది మంచి ప్రభుత్వం" ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగునని ఇంచార్జ్ ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమము నందు వంద రోజులలో ప్రభుత్వం సాధించిన ప్రగతి, మరియు జరిగిన అభివృద్ధి గురించి ఇంటింటికి తెలియజేసే ఉద్దేశముతో ప్రభుత్వం ప్రజావేదిక ద్వారా జరిగిన ప్రగతి వివరించబడుతుందన్నారు. ఈ కార్యక్రమము సెప్టెంబర్ 20వ తేదీ నుండి 26 వరకు అనగా ఏడు రోజుల పాటు జరుగునన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి పాంప్లేట్ మరియు స్టిక్కర్లు అందజేస్తూ జరిగిన ప్రగతిని మరియు సంక్షేమాన్ని సచివాలయ ఉద్యోగి ఇంటింటికి తిరిగి వివరించడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు సచివాలయ సిబ్బందికి సహకరించవలసినదిగా కోరడమైనదన్నారు. ఇందులో భాగంగా తేదీ: 21న ఉదయం 10 గంటలకు గుడ్లూరు గ్రామమునందు ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించబడునని, ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని గురించి వివరించడం జరుగుతుందన్నారు. కావున గుడ్లూరు గ్రామంలోని ప్రజలందరూ మరియు గుడ్లూరు మండలంలోని నాయకులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనదని ఎంపీడీఓ తెలియజేశారు.



# సంక్షేమ పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్


**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం జనరంజక పాలన సాగిస్తుందని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 7వ వార్డు డివిసి కాలనీలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని వంద రోజుల పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు వడ్రాణం మార్కండేయులు, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# మన ప్రభుత్వం - మంచి ప్రభుత్వం

## రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించే ఏకైక సీఎం చంద్రబాబు -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







**ఉలవపాడు పెన్ పవర్, సెప్టెంబర్ 20**

రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించే ముఖ్యమంత్రి, విజినరీ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం ఉలవపాడు మండలం కరేడు పంచాయితీ కొత్తపల్లెపాలెం గ్రామంలో ప్రజావేదికలో పాల్గొని 100 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్థానికులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ ఈ వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం, ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ వస్తోంది. పెన్షన్ మూడు నుంచి నాలుగు వేలకు పెంచాము. డీఎస్సీ ప్రకటించి 16 వేల పోస్టులు భర్తీ చేయబోతున్నాం. ప్రతి నెల ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. అన్నా క్యాంటీన్లు ప్రారంభించి ఐదు రూపాయలకే పేదల కడుపులు నింపుతున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పథకాలు కూడా అమల్లోకి రాబోతున్నాయి అని అన్నారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్జీవంగా మార్చి వేలకోట్లు దారి మళ్లించింది. సర్పంచులు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేకపోయారు. ఈ ప్రభుత్వంలో 1500 కోట్లు పంచాయతీ ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో ఒక కిలోమీటర్ సిమెంట్ రోడ్డు కూడా వెయ్యలేదు. ఈ ప్రభుత్వంలో ఒక్క కందుకూరు నియోజకవర్గం లోనే సీసీ రోడ్ల నిర్మాణానికి 15 కోట్ల రూపాయలు నిధులు రాబోతున్నాయి. 2014-19 మధ్య పల్లెల రూపురేఖలను నారా లోకేష్ ఎలా మార్చారో, ఇప్పుడు పవన్ కళ్యాణ్ పంచాయతీలకు ప్రాణం పోసి వెలుగులు నింపబోతున్నారు అని అన్నారు. విజయవాడకు వరదలు వస్తే, ఏడుపదుల వయసులో చంద్రబాబు ఎంత కష్టపడ్డారో మనమందరం చూసాం. ఆయన ముందుచూపు, విజనరీ వల్లే బాధితులు త్వరగా కోలుకున్నారు. నాతో సహా అనేకమంది ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు విజయవాడ వెళ్లి పది రోజులపాటు బాధితులకు అండగా నిలిచాం. చంద్రబాబు వచ్చిన దగ్గరనుంచి రాష్ట్ర ప్రజల గుండెల మీద చేయి వేసుకొని ప్రశాంతంగా నిద్ర పోగలుగుతున్నారు. బిజెపి సహకారంతో అమరావతి, పోలవరం నిర్మాణాలు ఇకనుంచి ఊపందుకు ఉంటాయి అని తెలిపారు. కొత్తపల్లెపాలెంలో ఇళ్ల స్థలాల సమస్య ఉంది. త్వరలో భూమి కొనుగోలు చేసి స్థలాలు పంపిణీ చేస్తాం. రెవిన్యూ, విద్యుత్ సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం. రామాయపట్నం పోర్టు, ఇండోసోల్ పరిశ్రమ పనులు పూర్తయ్యాక ఈ ప్రాంత వాసులకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. స్థానికులకే 90 శాతం ఉద్యోగాలు లభించేలా చూసుకునే బాధ్యత నాది అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఏ నమ్మకంతో మీరు నాకు ఓట్లు వేసి గెలిపించారో, ఈ ఐదేళ్లు పరిపాలన చేసి ఆ నమ్మకాన్ని కచ్చితంగా నిలబెట్టుకుంటాను. ముఖ్యంగా మత్స్యకారులు కూటమికి అండగా నిలిచారు. నా గెలుపులో మత్స్యకారుల పాత్ర ఎంతో ఉంది అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో, ఈ గ్రామంలో అనేకమందిపై అక్రమంగా కేసులు పెట్టారు. రెవిన్యూ సమస్యలు సృష్టించారు. ఐదేళ్లలో బాధితులందరికీ న్యాయం చేస్తానని మాట ఇస్తున్నాను అని అన్నారు. అంతకుముందు గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన పై పూల వర్షం కురిపిస్తూ వేదిక వద్దకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు, కరేడు గ్రామ టిడిపి అధ్యక్షుడు కన్నా ప్రసాద్, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీను, చెంచురామిరెడ్డి, గ్రామ నాయకులు నాయుడు యానాది, కోటయ్య, మహాప్రసాదు, కొక్కిలిగడ్డ జయరాం, సంకే వెంకటేశ్వరరావు, గొల్లపోతు వెంకటేశ్వర్లు, నాగరాజు, సురేష్, అప్పాడి ప్రసాదు, సింగోతు రాములు, ఏడుకొండలు, వెయ్యాల మహేష్, మండలంలోని పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి

### సిఐ వెంకటేశ్వరరావు





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 20**

ఇష్టంతో కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సామాజిక స్పృహ కలిగి ఉండాలని సిఐ వెంకటేశ్వరరావు సూచించారు. పట్టణంలోని తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే వెంకటేశ్వరరావు కళాశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమై కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థి దశలో ఎటువంటి మార్పులు చేర్పులు వస్తాయి అనే విషయాల మీద విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థిలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో మనిషి ఏ విధముగా గుర్తింపు తెచ్చుకొని గౌరవం గా జీవించాలంటే దానికి సంబంధించిన విషయాలను పూసగుచ్చినట్లు వివరించారు. విద్యార్థి దశలో కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని అటు తల్లిదండ్రుల మాటలు వింటూ ఇటు కళాశాలలోని అధ్యాపకులు చెప్పిన పాఠాలను జీవిత పాఠాలను అణువణువు నింపుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని తెలిపారు.విద్యార్థులు ఎవరు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సోషల్ మీడియా వైపు ఆకర్షితుల కాకుండా చెడు సావాసాలకు చెడు వ్యక్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. చక్కగా చదువుకొని అధ్యాపకుల మాటల మూటను ఒమ్ము చేయకుండా తల్లిదండ్రుల ఆశలకు ఆశయాలకు గండి కొట్టకుండా ప్రతిభతో విలువలతో జీవించాలని, ఇప్పటి నుండే ఒక మార్గదర్శకాన్ని తయారు చేసుకొని తదనుగుణంగా అడుగులు వేసి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని తెలిపారు. క్రమశిక్షణ పట్టుదల రెండు కళ్ళుగా చేసుకొని నీవు నీవుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని కోరారు .మనకు మనమే హీరో అనే విధముగా విద్యార్థి జీవితంలో ఉండి సాధించాలని ఏది కూడా అంతా సులభముగా రాదు కష్టపడితేనే జీవితము సుఖమయం అవుతుంది అని కష్టపడకుండా మన లైఫ్ స్టైల్ ఏది మారదని సమయము తిరిగి రాదు శ్రమించాలి అని తెలిపారు. విద్యార్థులకు ప్రథమ గురువు తల్లిదండ్రులు వారి ఆశయాలకు అనుగుణంగా సాధన చేయాలని చదువు జ్ఞానాన్ని పెంచుతుంది విలువను ఇస్తుంది కావున 30 సంవత్సరాల లోపు విద్యార్థుల భవిష్యత్తును సుఖమయ జీవితముగా మలుచుకోవాలని విద్యార్థులు ఎవరూ కూడా మత్తు మారకద్రవ్యాల మీద దృష్టి పెట్టకుండా మైనరు విద్యార్థులు ఎవరూ కూడా డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు , ఫిజికల్ డైరెక్టర్ తొట్టెంపూడి సుబ్బారావు,మస్తాన్వలి, శిరీష, ఉష, శాలిమ, సీతారావమ్మ, శివకుమారి, బాబురావు ,హజరత్ అయ్యా,కట్ట సుబ్బారావు ,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దామచర్ల ఆంజనేయులు వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలి

### టిడిపి రాష్ట్ర నాయకుడు దామచర్ల సత్య



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 20:**

ఈనెల 22న మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు17వ, వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, జోన్ 1 కోఆర్డినేటర్ దామచర్ల సత్య జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని మల్లవరపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను ఆవిష్కరణ జరుగునని తెలిపారు. మండలంలో పూర్తి అయిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం తోపాటు, నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం తో పాటు, రక్త దాన శిబిరం ప్రారంభించినట్లు సత్య తెలిపారు. ఉపాధి అవకాశాల కోసం గ్రామాల్లో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు కల్పించే విధంగా మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం దామచర్ల ఆంజనేయులు సమస్మరణ సభ జరుగునని తెలిపారు. ఈ సమస్మరణ సభకు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. దామచర్ల ఆంజనేయులు వర్ధంతి కార్యక్రమానికి కొండపి నియోజకవర్గం తో పాటు, జిల్లాలోని దామచర్ల అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని దామచర్ల సత్య తెలిపారు.

# మంచి ప్రభుత్వం మేలు చేసే ప్రభుత్వం

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 20:**

సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని నిరూపించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పామూరు మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్దన్ రావు మాట్లాడుతూ ఇంటి వద్దనే అవ్వాతాతలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ ప్రతి నెల ఒకటో తేదీని సూర్యుడు రాకముందే అందజేస్తున్నారు అని తెలిపారు. అది కూడా ఒక్కరోజులోనే పంపిణీ చేయడం ఒక చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. ఈ వందరోజుల పాలనలో అవ్వ తాతలు ఆనందంగా సంతోషాలతో ఉన్నారని అన్నారు. అన్నక్యాంటీన్ లతో లక్షలాది మంది పేదలకు ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. కనీసం ఐదు రూపాయలకు టీ కూడా దొరకని పరిస్థితులలో మూడు పూట్ల అన్నం పెట్టి ఆదుకుంటున్న ప్రభుత్వం ఇది నిజంగా మంచి ప్రభుత్వం అని అన్నారు. మెగా డీఎస్సీ తో నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించబోతున్నందుకు చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. రైతు కష్టం తీర్చేందుకు రూ.1674 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిల చెల్లింపు చేస్తున్నారని తెలిపారు. మహిళల పక్షపాతి చంద్రబాబు నాయుడు అని మరోసారి రుజువైందని అన్నారు. ప్రతి సంక్షేమ కార్యక్రమంలో మహిళలను భాగస్వాములు చేస్తూ మహిళా సాధికారికత ను నెరవేరుస్తూ మహిళలకు అగ్ర తాంబూలం అందిస్తున్నారని అన్నారు.

త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపావళి నుంచి ఇంటింటికి గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని గత ప్రభుత్వ పాలనతో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని వ్యవస్థల్ని గాడిలో చంద్రబాబు పెడుతున్నారని అన్నారు. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని ఆర్థిక మాంద్య పరిస్థితుల నుంచి బయటపడేందుకు చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. విజయవాడలో వరద బీభత్సం సృష్టించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తే రాత్రింబవళ్లు ఏడుపదుల వయసులో నాయకులను అధికారులను సమన్వయం చేసుకుంటూ చంద్రబాబు పడిన కష్టాన్ని ప్రజలు ఎవరు మర్చిపోరని గుర్తు చేశారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసమే పనిచేసే చంద్రబాబు రాష్ట్రానికి అవసరమని అన్నారు. ఇక మీదట కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కోటపాటి జనార్దన్ రావు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చంద్రబాబు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారుల దుస్తులకు అనుమోలు రాములు నగదు అందజేత



**వలేటివారిపాలెం పెన్ పవర్, సెప్టెంబర్ 20**

మండలంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయానికి వారికి పోలినేని పాలెం మాజీ సర్పంచ్ అనుమోలు రాములు క్రీడాకారుల దుస్తులకు ఆర్థిక సహాయం అందజేశారు. రాములు తల్లి అనుమోలు ఆదెమ్మ జ్ఞాపకార్థం 20,000 రూపాయలు విద్యార్థినులకు ఆటలకు సంబంధించిన డ్రెస్ కొనుగోలుకు ఆర్థిక సహాయం అందజేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. రాములు దాతృత్వానికి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గోవర్ధని టీచింగ్ సిబ్బంది వారిని అభినందించారు.

# జిల్లా వైకాపా అధ్యక్షుడిగా బూచేపల్లి



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 20**

ప్రకాశం జిల్లా వైకాపా అధ్యక్షులుగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ని, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను నియమిస్తూ వైఎస్ఆర్సిపి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన ఎస్సై సాంబశివయ్య



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 20**

పట్టణ ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న సాంబశివయ్య, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యపై ప్రధానంగా దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని, అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

# క్రీడా పోటీల సన్నాహక సమావేశానికి గైర్హాజరైన ప్రధానోపాధ్యాయులు

### క్రీడల నిర్వహణకు పాఠశాలల నుంచి సరైన సమాచారం అందక పడిన ఇబ్బందులు.

### అసహనం ,అసంతృప్తి వ్యక్తం చేసిన క్రీడా పోటీల మండల కన్వీనర్, కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాశయ్య.



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీల సన్నాహక సమావేశానికి మండలంలోని ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు గైర్హాజరు కావడం పట్ల క్రీడా పోటీల మండల కన్వీనర్, కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ర కాశయ్య అసహనం అసంతృప్తి వ్యక్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు తీసుకున్నది .అందులో భాగంగా మండల స్థాయిలో ఈనెల 20వ తేదీన విద్యార్థులకు అండర్ 14 ,అండర్ 17 విభాగాలలో వివిధ రకాల ఆటల పోటీలు, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది .అందులో భాగంగా క్రీడా పోటీల నిర్వహణకు ఒకరోజు ముందు అనగా ఈ నెల 19 తేదీన కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో మండల కన్వీనర్ ,ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ర కాశయ్య అధ్యక్షతన పోటీల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి హాజరు కావలసిందిగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించామని కాశయ్య తెలిపారు. అయితే సమావేశానికి మండలంలోని ఉన్నత పాఠశాలలకు చెందిన ఒక్క ప్రధానోపాధ్యాయుడు లేదా వ్యాయామ ఉపాధ్యాయులు కూడా హాజరు కాలేదని ఆయన చెప్పారు. దీనితో ఈనెల 25వ తేదీన క్రీడా పోటీల నిర్వహణ కు ముందస్తు ఏర్పాట్లు చేసుకునేందుకు ఇబ్బందులు కలిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .ఏ పాఠశాల నుంచి ఎంతమంది విద్యార్థులు హాజరవుతున్నారు ?ఎంతమంది వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు క్రీడా పోటీల కార్యక్రమానికి హాజరవుతున్నారనే సమగ్ర సమాచారం లేకపోవడంతో ముందస్తు ఏర్పాట్లు చేసేందుకు ఇబ్బందులు పడ్డామని పోటీలో మండల కన్వీనర్ కాశయ్య శుక్రవారం పెన్ పవర్ ప్రతినిధికి వివరించి విచారం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం తన ఒక్కని బాధ్యత కాదని మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వ్యాయామ ఉపాధ్యాయుల బాధ్యత అనే విషయాన్ని అందరూ గ్రహించాలని ఆయన కోరారు.

## పొదిలిలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్ శ్రీనివాసులు




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

పొదిలి పట్టణం లోని పారిశుద్ధంపట్ల మునిసిపల్ కమిషనర్ పి శ్రీనివాసులు ప్రత్యేక దృష్టి సారించారు ఆయన ఇటీవలనే నూతనంగా నగర పంచాయతీ కమిషనర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు అలాగే పొదిలి పట్టణంలో కమిషనర్ శ్రీనివాసులు విస్తృతంగా పర్యటిస్తూ పారిశుద్ధపు కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తూ తనదైన శైలిలో వ్యవహరిస్తున్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా కమిషనర్ శ్రీనివాసులు పొదిలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు గట్టి కృషి చేస్తున్నారు కమిషనర్ పనితీరు పట్ల పట్టణ ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు

## విద్యార్థులకు క్రీడా దుస్తుల బహుకరణ





**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 20**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులను వలేటి ఆంజనేయులు జ్ఞాపకర్థం గా వారి కుమారులు వలేటి శ్రీధర్ నాయుడు, మధుసూధన రావు 41మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. గతంలో పాఠశాల ఏర్పాటు చేసేటప్పుడు పాఠశాలకు అవసరమైన కొంత స్థలాన్ని కూడా ఇవ్వటం జరిగిందని పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ సుబ్బరామయ్య, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కత్తి ఐజక్, మరియు వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య , సూర్యనారాయణ, దామోదర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రామస్తులు వలేటి ఆంజనేయులు,యువ నాయకులు కాకుమాని హర్షకుమార్,వలేటి నరసింహం,గుత్తా కొండయ్య, గుత్తా తిరుపతయ్య, చుండూరి కోటేశ్వరరావు, వలేటి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సి పీ ఎస్ ను రద్దు చేయండి



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానమైన సిపిఎస్ ను రద్దు చేయండి అనిశాసనసభ్యులు నక్కా ఆనంద బాబు గారిని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లటూరులో కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సి పి యస్ ను వారంలో రద్దు చేస్తానని చెప్పి హామీ నిలబెట్టుకోవాలి అని అడిగితే ఉద్యమ%ళి%కు పిలుపునిచ్చిన సమయంలో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ సి పి యస్ ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ ఆనంద బాబు మాట్లాడుతూ “మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,అసెంబ్లీలో రద్దు చేస్తామని ప్రకటించడం జరిగిందని త్వరలోనే అక్రమంగా పెట్టిన కేసులు అన్నిటిని కూడా రద్దు చేస్తామని తెలియజేశారు”. ఈ కార్యక్రమంలో పి శివరామ కృష్ణ,జి గోకర్ణ ప్రసాద్,తదితరులు ఉన్నారు.

# పేదలకు మంచి చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్రంలో పాలన సాగిస్తున్నది జవాబుదారీ ప్రభుత్వం - మంచి ప్రభుత్వం**

**పేద ,బడుగు ,బలహీన,వర్గాల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం -100 రోజుల్లోనే పలు సంక్షేమ పథకాల అమలు**

**విపత్తుల అధిగమించి బాధితులకు భరోసా -గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

రాష్ట్రంలో పేదలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో “ఇది మంచి ప్రభుత్వం” అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు గత వైసీపీ ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను రూ.3000 నుంచి ఒకేసారి రూ.4000 లకు పెంచి అత్యంత సాహోపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారన్నారు. విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా 10 రోజుల పాటు బస్సులో ఉండి నిత్యం బురద నీళ్లలో తిరుగుతూ ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా 16 వేల437 మందికి ఉద్యోగాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా “అన్న క్యాంటీన్” లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని నిన్నటి రోజు వేలాది మంది ప్రజల మధ్య గిద్దలూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభించటం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో గ్రామ పంచాయతీలను నిర్వీర్యం



చేసిందని, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు జీవంపోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వమన్నారు. గిద్దలూరు పట్టణంలో త్రాగునీటి సమస్యను పరిష్కారం చేస్తానని, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేస్తామన్నారు. అదే విధంగా సగిలేరు వాగు పరివాహక ప్రాంత ప్రజల పరిరక్షణకు చర్యలు చేపడతామన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో గతంలో ఎంతో అభివృద్ధి చేశానని, భవిష్యత్తులో గతంలో కంటే మరింత అభివృద్ధి చేస్తానని అశోక్ రెడ్డి హర్షధ్వానాల మధ్య హామీ ఇచ్చారు. సగిలేరు వాగు పరివాహక ప్రాంతంలో రక్షణ గోడల నిర్మాణానికి నిధులు మాజూరు చేయించానని గత పాలకులు ఆపనులు చేయకపోవడంతో నిధులు వెనక్కి పోయాయని తెలిపారు ఆట్లే రామన్నాకత్తువ నుంచి



గిద్దలూరుకు నీటిని తరలించేందుకు ఉద్దేశించి పైపులు కూడా తొలిపెట్టాగా పనులకు తిలోదకాలు ఇచ్చారన్నారు గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ,కేవలం బటన్ నొక్కుడు తాడేపల్లి ప్యాలెస్లో పడుకొనుడు తోనే పాలన సాగింది తప్పా ఎలాంటి అభివృద్ధి పూసేలేదన్నారు మంచి ప్రభుత్వం వచ్చిందని మంచిని ఆశీర్వదించమని ఆశోక్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆశోక్ రెడ్డి నగరపంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, కమిషనర్ వెంకటదాసు, గిద్దలూరు ఎమ్మార్వో ఆంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానే శావలి, పట్టణ కౌన్సిలర్లు, గిద్దలూరు ఎండీఓ, ఎంఈఓలు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదు

**ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే.సురేష్ డిమాండ్**






**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 20:**

డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, ఆటో వర్కర్స్ యూనియన్ గుడ్లూరు, కందుకూరు, ఉలవపాడు కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం కందుకూరు ఆర్టీవో కార్యాలయం దగ్గర సీఐటీయూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో నెల్లూరు జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే.సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ యాక్ట్ సవరణ చట్టం తీసుకువచ్చిందని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతుంది. ఇది అమలు జరిగినట్లయితే ఆటో కార్మికులందరూ కూడా వీధిపాలు అవుతారని జిల్లా కార్యదర్శి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా, ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకొని, డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్తా ఉంది అని, దీనివలన డ్రైవింగ్ టెస్ట్ సర్టిఫికెట్లు తీసుకోవాలన్నా, వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్లు తీసుకోవాలన్న, వాహనాల రిజిస్ట్రేషన్ జరగాలన్న జిల్లా వ్యాప్తంగా ఒకే ప్రాంతం వెళ్లి అంటే నెల్లూరు వెళ్లి ఈ సర్టిఫికెట్లు తీసుకోవాలన్నారు. రోజువారీగా ఆటోలు తోలుకుంటూ జీవనం గడుపుతున్న, ఆటో కార్మికులు నెల్లూరు వెళ్లి సర్టిఫికెట్ తీసుకోవడం వ్యయ ప్రయాసలతో కూడిన పని కొన్ని రాత్రులు అక్కడే ఉండాల్సి వస్తుందని, చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. కావున డ్రైవింగ్ టెస్ట్ , వాహనాల ఫిట్నెస్ టెస్టులను కందుకూరు ఆర్టీవో కార్యాలయంలోనే చేయాలని, ప్రవేట్ సంస్థలకు అప్పగించరాదని, సెన్సార్ ఫిట్నెస్ ట్రాక్కులను వెంటనే నిలుపుదల చేయాలని జిల్లా కార్యదర్శి కే.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు జి వి కుమార్ ఎస్ ఏ గౌస్, గుడ్లూరు మండల సిఐటియు కార్యదర్శి కొట్టే వెంకయ్య, గుడ్లూరు ఎర్రప్రగడ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గడ్డం రాజేష్, నాయకులు కొట్టే పుల్లయ్య, అంబలకారి చిట్టిబాబు, అక్కిలగుంట జార్జి, కోటేశ్వరరావు, హనుమంతరావు, శివ, ఎస్కే షరీఫ్, జాషువా, మల్లికార్జునరావు, అమ్మోరు పాలెం శ్రీను, పులి మాల్యాద్రి, ఉలవపాడు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం**
**పెన్ పవర్ సెప్టంబర్ 20**




ఈనెల 27, 28, 29 తేదీలలో పామూరులో జరిగే ప్రకాశం జిల్లా సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయాలలో అనూహ్యమైన మార్పులు జరిగిన నేపథ్యంలో కమ్యూనిస్టులు కూడా దానికి సరిపడా సైద్ధాంతిక శిక్షణ జరపటం ఆవశ్యకతగా ఏర్పడిందన్నారు. పార్టీ క్యాడర్లో సైదాంతిక అవగాహన రాజకీయ చైతన్యం కల్పించాలని, ఉద్దేశంతో ఈ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని జిల్లా సమితి సభ్యులు, మండల కార్యదర్శులు, పార్టీ ప్రధాన బాధ్యులు పామూరులో జరిగే జిల్లా స్థాయి తరగతులకు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, ఏఐటియుసి నాయకులు ఆవుల యోగయ్య, గుంటూరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సుషుమ్న క్రియా యోగ ధ్యాన శిక్షణ





**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 20**

మండల కేంద్రమైన స్థానిక టి ఎమ్ రావు ఉన్నత పాఠశాల నందు దివ్య బాబాజి, భీమవరం ఫౌండేషన్ కు చెందిన ఏ ఉమాదేవి విచ్చేసి ఉపాధ్యాయులకు విద్యార్థులకు సుషుమ్న క్రియ యోగ ధ్యాన శిక్షణ ఇచ్చారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా అభ్యసన చేస్తే 49 రోజులలో అత్యున్నత ఫలితాలు వస్తాయని జ్ఞాపక శక్తి, ఆరోగ్యం,ఆనందం, ఉత్సాహం పెరిగి నూతన ఉత్తేజవంతులు అవుతారని వివరించారు.ఈ కార్యక్రమం భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ,ప్రముఖ సినీ నటుడు రజనీకాంత్ లాంటివారు ప్రశంసలు పొందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీతారామరాజు జి జి ప్రసాద్,పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు,హెడ్మాస్టర్ చందులూరి రామకోటేశ్వరరావు, సిహెచ్ వి ఉమామహేశ్వరరావు, చేబ్రోలు శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఓ 85ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ పీహెచ్‌సీ వైద్యుల సంఘం సభ్యులు నిరసన

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 20**

ప్రభుత్వం, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ (పీహెచ్‌సీ) వైద్యుల మధ్య బుధవారం జరిగిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. చర్చలు సానుకూలంగా ఉన్నాయని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, వైద్యులు ప్రభుత్వ ప్రతిపాదనలను తిరస్కరించారు మరియు తమ ప్రాథమిక డిమాండ్ అయిన జిఓ 85 రద్దు చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని ప్రకటించారు. జీవో 85 రద్దుచేసే సమ్మెలో భాగంగా నేడు బాపట్ల జిల్లాలోని అన్ని పీహెచ్సీలలో ఉన్న డాక్టర్లు సమ్మె నిర్వహించి డి ఎం హెచ్ ఓ కి వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా స్వచ్ఛందంగా విధులకు గైర్హాజరయ్యి బాపట్ల డిఎంహెచ్ఓ ఆఫీస్ వద్ద శాంతియుతమైన సమ్మె నిర్వహించారు. సమ్మెను పొడిగించాలని వైద్యుల నిర్ణయంతో, పిహెచ్‌సిలపై ఆధారపడిన గ్రామీణ ప్రాంతాల్లోని రోగులు గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈరోజు జరిగిన శాంతియుతమైన సమ్మెలో డాక్టర్ గోపీనాథ్ డాక్టర్ కిరణ్ డాక్టర్ జాన్ ప్రసాద్ డాక్టర్ షైలాబాను డాక్టర్ అనీష్ తదిరులు పాల్గొన్నారు.



# 21న కొమరోలులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణ

**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.**

**మండల అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు ,ఎన్డీఏ కూటమినేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలి.**

**మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి ఏర్పడి వందరోజులు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారని కొమరోలు






మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనియని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు .రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు కొమరోలు లోని గ్రామ సచివాలయాల ప్రాంగణంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని, ఆ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి వారికి ప్రభుత్వం పై విశ్వాసం, నమ్మకం అభిమానం ల్పించేందుకు కృషి చేస్తారని ఆయన తెలిపారు. కావున మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ ,జనసేన, బిజెపి పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకటేశ్వర్లు యాదవ్ కోరారు.

# పొదిలి మండలంలో మంచి ప్రభుత్వం కార్యక్రమం









**పొదిలి, ఎన్ పవర్ సెప్టెంబర్ 20**

పొదిలి మండలంలో మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నాడు జరిగింది మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు పొదిలి నగర పంచాయతీ పరిధిలోని కాటూరి వారి పాలెం గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆ గ్రామంలో నరేష్ బాబు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో వంద రోజుల్లో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి అవగాహన కలిగించారు అదేవిధంగా పొదిలిలో కూడా మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం ఎస్సీ విభాగపు నాయకులు జ్యోతి మల్లికార్జున నేతృత్వంలో దేశం కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు పాలనలో సాధించిన అభివృద్ధి కార్యక్రమా లను వివరించారు అదేవిధంగా మండలంలోని రామాపురం గ్రామంలో తెలుగుదేశం నాయకులు పి కొండలు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశ ప్రభుత్వ 100 రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం పద్మ తో పాటు ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 20**

కావలి పట్టణంలోని కచ్చేరిమిట్టలో ఉన్న మున్సిపల్ పాఠశాల ను శుక్రవారం ఎంఈఓ సిహెచ్ వెంకటసుబ్బయ్య (2) తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు, మధ్యాహ్న భోజనము మెనూ ప్రకారం పెడుతున్నార లేదా నాణ్యత గా ఉందా లేదా అని పరిశీలించారు. తదుపరి ఎండిఎం ఇంప్లిమెంట్ ఏజెంట్లకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులకు కూడా పాఠశాల అభివృద్ధికి సంబంధించి పలు సూచనలు చేశారు.

## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న కోటపాటి జనార్ధన్ రావు, యారవ శ్రీనివాసులు



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 20**

రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఏ తమీం అన్సారియా ఆదేశాల మేరకు స్వచ్ఛత హి 2024 సేవ కార్యక్రమం పామూరు మండలం, బొట్లగూడూరు గ్రామం నందు శుక్రవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా బొట్లగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు , కనిగిరి ఏఎంసి యారవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొనకనమిట్ల మండలంలో విద్యుత్ అంతరాయం

**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 20**

కొనకనమిట్ల మండల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ మెయింటేనెన్స్ పనుల కారణంగా నేడు అనగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏ.ఈ రామకృష్ణ తెలియచేశారు.కొనకనమిట్ల మండలంలోని అన్ని గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏ.ఈ రామకృష్ణ కోరారు.

## పొన్నూరు విద్యానగర్లో చోరీ



**పొన్నూరు: పెన్ పవర్ సెప్టెంబర్ 20**

పట్టణంలోని విద్యానగర్లో ఆత్యాల శేషారత్నం ఇంటిలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. కుటుంబ సభ్యులతో కలిసి శేషారత్నం ఊరు వెళ్లి శుక్రవారం వచ్చి చూసేసరికి దొంగలు ఇంటి వెనుక కిటికీ పగలగొట్టి 5సవర్ల బంగారం, రూ.50వేలు నగదు చోరీ చేసినట్లు గ్రహించారు. అనంతరం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనాస్థలానికి వచ్చి పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొనకనమిట్ల నూతన ఎస్.ఐగా రాజ్ కుమార్ బాధ్యతలు



**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 20**

కొనకనమిట్ల మండల నూతన ఎస్.ఐ గా రాజ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్.ఐ మాధవరావు హనుమంతునిపాడు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ..అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితేకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు.అదే విధంగా మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ నా కర్తవ్యాన్ని నిర్వహిస్తాన్ని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకి ఘన నివాళులు

### ఇరిగినేని తిరుపతినాయుడు 86వ జయంతి



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 20**

ఇరిగినేని తిరుపతినాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభ్యులు. ఆయన 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయం సాధించి వరుసగా 1999 నుంచి 2004 ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి అని డోల శేషాద్రి అన్నారు.స్వర్గీయ మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు గారి 86వ జయంతి వేడుకలు శుక్రవారం బోట్లగూడూరు నందు ఘనంగా నిర్వహించారు .సందర్భంగా కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహరెడ్డి ,వారి తనయుడు ఇరిగినేని రవి , హాజరై తిరిగినేని తిరుపతి నాయుడు గాడ్ పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇరిగినేని తిరుపతినాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభ్యులు. ఆయన 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయం సాధించి వరుసగా 1999 నుంచి 2004 ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి ఇరిగినేని తిరుపతినాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి, అక్కిదాసరి సత్యం, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య, మహేష్, టీడీపీ శ్రేణులు మరియు ఇరిగినేని అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 25న పాఠశాల స్థాయిలో జన విజ్ఞాన వేదిక సైన్స్ సంబరాలు నిర్వహణ

**టాలెంట్ టెస్ట్ పోటీలలో మండలంలోని అన్ని పాఠశాలల్లో 8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొనాలి.**

**కొమరోలు లోని మండల విద్యాశాఖాధి కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంఈఓ2, బొర్రా వెంకటరత్నం ,జన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య తదితరులు.**







**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 20.**

జన విజ్ఞాన వేదిక సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన పాఠశాల స్థాయిలో జన విజ్ఞాన వేదిక సైన్సు సంబరాలను నిర్వహిస్తున్నట్లుగా జనవిజ్ఞాన వేదిక కొమరోలు మండల శాఖ అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య ,కార్యదర్శి బొర్ర ఈశ్వర కుమార్ జిల్లా కార్యదర్శి ఏ విశ్వరూప చారి తెలిపారు. శుక్రవారం కొమరోలు లోని మండల విద్యాశాఖ కార్యాలయం లో ఏర్పాటుచేసిన జన విజ్ఞాన వేదిక సంబరాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య ,అధ్యక్షత వహించగా, కొమరోలు ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏ విశ్వరూప చారి ముఖ్య అతిథులుగా పాల్గొని పోస్టర్ను ఆవిష్కరించారు. ఆ సందర్భంగా ఎంఈఓ 2 వెంకటరత్నం మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ సంబరాలు, చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడం వలన విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక కొమరోలు మండల శాఖ అధ్యక్షులు అల్లూరయ్య మాట్లాడుతూ, ఈనెల 25వ తేదీన పాఠశాల స్థాయిలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ సంబరాల పోటీలు నిర్వహిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. అందువల్ల మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎనిమిది తొమ్మిది పది తరగతులు చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా సైన్ సంబరాల పోటీలలో పాల్గొని తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలిగి తీసే ప్రయత్నం చేయాలని ఆయన కోరారు .జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి విశ్వరూప చారి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సైన్స్ సంబరాలు పోటీలు నిర్వహిస్తున్నామని ,అందులో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్ 25 నుంచి సైన్ సంబరాలు పాఠశాల స్థాయి నుంచి ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలు ,సాంఘిక దురాచారాలు తదితర వాటిని సమూలంగా నిర్మూలించి, సమాజంలో పెను మార్పులు తెచ్చేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నదని తెలిపారు.

## సంక్షోభంలోనూ.. సంక్షేమం అందించిన మంచి ప్రభుత్వం

### చీరాల ఎమ్మెల్యే మద్దులూ రి మాలకొండయ్య



**చీరాల, సెప్టెంబర్ 20, పెన్ పవర్**

సంక్షోభంలోనూ.. సంక్షేమం అందించిన మంచి ప్రభుత్వం, టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం అని, చీరాల ఎమ్మెల్యే మద్దు లూరి మాలకొండయ్య అన్నా రు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 100రోజుల పరిపాలనలో, ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని, చీరాల ము న్సిపల్ పరిధిలోని మరియమ్మ పేటలో,చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్ర మాన్ని, వంద రోజుల్లో చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను, ప్రజలకు సవివరంగా, ఎమ్మెల్యే కొండయ్య తెలియజేశారు. సంక్షోభంలోనూ.,సంక్షేమం అందిం చి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అని, ప్రజల చేత కూటమి ప్రభుత్వం అని పించుకుందన్నారు. ఇంటింటికి వెళ్లి, వందరోజుల పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించి, స్వయం గాఇంటింటికి స్టికర్స్ నుఅంటిం చి, 100 రోజుల మంచి పాలన అందించిన, ఇది మంచి ప్రభు త్వం కరపత్రాలను స్వయంగా ఎమ్మెల్యే కొండయ్య ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ చక్ర వర్తి, సచివాలయ సిబ్బంది, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెంచుగాని పాలెంలో పోషణ మాసోత్సవాలు పాల్గొన్న సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 20**

గర్భవతులు బాలింతలో రక్తహీనత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ.విజయలక్ష్మి తెలిపారు. కావలి మండల పరిధిలోని చెంచుగాని పాలెం గ్రామంలోని బిసి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు కిషోర బాలికల్లో రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పిల్లల పరిశుభ్రత గురించి ఆమె అవగాహన కల్పించారు 3 నుండి 6 ఏళ్ల పిల్లలందరిని అంగన్వాడి కేంద్రాలకు పంపారన్నారు ఫ్రీ స్కూల్ మెటీరియల్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సుహాసిని, అంగన్వాడి టీచర్లు ఝాన్సీ,ప్రసన్న, శ్రీలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశలు, గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.



# ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- బాపట్ల ఎంఎల్ఏ పిట్టలవానిపాలెం మండలం గోకరాజు నల్లిపోయిన వారి పాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమాన్ని నిర్వహించారు







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 20**

సచివాలయ ఉద్యోగులు ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ అన్నారు. పిట్టలవానిపాలెం మండలం గోకరాజు నల్లిపోయిన వారి పాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం 100 రోజుల్లో నిర్వహించిన కార్యక్రమాలపై కరపత్రాన్ని అందించడంతోపాటు స్టిక్కర్ను అంటించాలని తెలిపారు. ప్రధానంగా అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు ఐదు రూపాయలకే ఆకలి తీర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ గంధం రవీందర్ అధికారులు సువార్త మారుతి శేషమాంబ మాట్లాడారు. బాపట్ల జనసేన పార్టీ ఇన్చార్జి నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు తీస్తున్నాయని అన్నారు గత పాలనలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమయ్యారని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దబ్బకూటి మాధవరావు, తాసిల్దార్ మెహర్ కుమార్ యు ఓ ఆర్ డి పద్మజ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అన్న క్యాంటీన్ ప్రారంభం

**రూ 5 లకే పేదవాని కడుపు నింపే కార్యక్రమం -ఈ పథకానికి గత వైకాపా ప్రభుత్వం తూట్లు పొడిచి పేదవాని కడుపుకొట్టింది**

**పేదలు ఆనందగా ఉండటమే తెలుగుదేశం కూటమి ప్రభుత్వ లక్ష్యం -పేదలకు అండగానిలిచే ప్రభుత్వం ఎన్డీఏ నే ముత్తు ముల ఆశోక్ రెడ్డి**






**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

పేదల కడుపునింపి వారి కండ్లలో ఆనందం చూడటమే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇచ్చిన హామీలను ఒక్కోటిగా అమలు చేస్తూ , రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి కృషి చేస్తూ మరోప్రక్క రాష్ట్ర అభివృద్ధి ,మరోప్రక్క సంక్షేమం అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు . పేదవాని కడుపు నింపేందుకు ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేశారని ముత్తుముల ఆశోక్ రెడ్డి పేర్కొన్నారు గురువారం రాత్రి 8.30గంటల సమయంలో ఆశోక్ రెడ్డి అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు .రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్ లను ఏర్పాటుచేసి రూ5 లకే పేదల కడుపు నింపాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి ఇప్పటికే మొదటివిడతగా 100 కేంద్రాల్లో అన్న క్యాంటీన్లను ప్రారంభించారని పేర్కొన్నారు రెండవ విడతగా గురువారం నాడు 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు పేదల ఆకలి తీర్చి వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలనే ఏకైక లక్ష్యంతో గిద్దలూరులో అన్నక్యాంటీన్ ప్రారంభించమన్నారు 2014 లోనే తెలుగుదేశం ప్రభుత్వం అన్న క్యాంటీన్ ల ఏర్పాటు చేసిందని కానీ గత వైకాపా ఈ పథకాన్ని గాలికి వదిలేసి పేదల నోటికాడి కూడు తీసిదన్నారు . కాకుండా ర్రాష్టాన్ని అప్పుల ఊబిలో దించి ఖాజానాను ఖాళీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ్ లు ఆంద్రప్రదేశ్ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ర్రాష్టాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు పోతూ అభివృద్ధి, సంక్షేమం కొనసాగిచటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు . గత ఐదు ఏండ్లలో ఉద్యోగుల కు సామాజిక పెంషన్ లను ఒకటవ తేదీన ఇచ్చిన దాఖలాలు లేవని ,కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒకటవ తేదీననే సామాజిక పెంక్షన్లను , ఉద్యోగుల జీత భత్యాలు చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వాని దే నన్నారు. వరద ముంపు ప్రాంతం లో పది రోజుల పాటు బురద నీళ్లలో తిరుగుతూ ముంపుబాధితుల నోదారుస్తూ వారికి భరోసా నించి సహాయ కార్యక్రమాలు చేస్తూ ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దే నన్నారు. ఇందులో పవన్ కళ్యాణ్ కృషి ఆమోఘమన్నారు.

ఎన్ని ఆటంకాలు ఎదురైన మొక్కవోని దైర్యం తో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం ,రైతు సంక్షేమం నిరుద్యోగ యువతకు ఉపాధి మరోప్రక్క రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పాలన సాగిస్తుందని 2047 కు పేదరికం లేని రాష్ట్రంగా ఆంద్రప్రదేశ్ ను తీర్చి దిద్దడమే లక్ష్యమన్నారు అదే ఎన్డీఏ విజన్ అని పేర్కొన్నారు అన్నాక్యాంటీన్ ప్రారంభోత్సవం కు వచ్చిన ఎమ్మెల్యే కు నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఈసందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యకర్తలు ఆశోక్ రెడ్డిని ఘనంగా సత్కరించారు ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయరెడ్డి కమీషనర్ వెంకటదాస్, గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు, మండల రెవిన్యూ అధికారి ఆంజనేయ రెడ్డి, టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మార్తాల సుబ్బారెడ్డి, కటికే యోగానంద్, బండ్లమూడి ఆంజనేయులు, పట్టణ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి మరియు ఎన్డీయే కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గోన్నారు.

## గిద్దలూరు మండలం వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న స్కూల్ శానిటేషన్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలి

**గిద్దలూరు తాసిల్దార్‌కు వినతి పత్రం**



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

పలు పాఠశాలాల్లో పని చేస్తున్న శానిటేషన్ సిబ్బంది కి గౌరవవేతనాలు చెల్లించాలని కోరుతూ శుక్రవారంనాడు గిద్దలూరు తహసీల్దార్ కు వినతిపత్రాన్ని సర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బండ నరసింహులు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు గత ఎనిమిది నెలలుగా గౌరవ వేతనము రాకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. ఈ అంశంపై పలుమార్లు మండల విద్యాశాఖ అధికారులకు విన్నవించుకున్న సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. సమస్య పరిష్కారం కోసం జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని 8 నెలల గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం ,ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి వర్కర్ కు ప్రమాద బీమా, పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు పుష్ప, సమీరా, ఎం రాధా ,మౌలాబి ,జహీరాభి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ డి.ఆర్ బాలల క్రీడోత్సవాలు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే






**కావలి : పెన్ పవర్ సెప్టెంబర్ 20**

కావలి పట్టణంలోని జవహర్ భారతి క్రీడా మైదానంలో డాక్టర్ డి.ఆర్ బాలల దినోత్సవ ప్రారంభ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ రామ్ సామాజిక సాంస్కృతిక సేవ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే కావలి పట్టణం మరియు మండలం క్రీడా పోటీలను ఎమ్మెల్యే క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు.అనంతరం డి.ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి వివిధ పాఠశాల విద్యార్థులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జవహర్ భారతి కళాశాలలో ఎమ్మెల్యే అరుదైన అనుభూతిని గుర్తు చేశారు. నాడు జవహర్ భారతి కళాశాల విద్యార్థిగా అధ్యాపకుడిగా పనిచేసి నేడు శాసనసభ్యుడు హోదాలో రావడం సంతోషంగా ఉందన్నారు. క్రీడలు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని నింపుతాయి అన్నారు. జాతీయస్థాయిలో క్రీడల్లో రాణిస్తుంది నిరుపేద విద్యార్థులే అన్నారు. జవహర్ భారతి కళాశాల నుంచి ఎన్నో నేర్చుకున్నానని దేశంలో ఏ మూలకి వెళ్ళినా జవహర్ భారతి కళాశాల మూలాలు ఉంటాయన్నారు. జవహర్ భారతి కళాశాల అభివృద్ధిలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

## సెయింట్ ఆన్స్‌లో సి.ఎన్.సి. మెషీన్స్ పై ముగిసిన రెండు రోజుల వర్క్ షాప్




**చీరాల, సెప్టెంబర్ 20, పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో, సి ఎన్ సి మెషీన్ ఇన్ ఇండస్ట్రియల్ అప్లికేషన్స్ పై, రెండు రోజుల వర్క్ షాపు ను, విజయవంతంగా ముగిసిం దని, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెం ట్ శ్రీమంతుల లక్ష్మణ రావు లు సంయుక్తంగాతెలిపారు.సి.ఎన్.సి మెషీన్ ఇన్ ఇండస్ట్రియల్ అప్లికేషన్స్ పై, రెండు రోజుల వర్క్ షాపును, బీటెక్ మెకానిక ల్ మూడవ, నాల్గవ సంవత్స రం చదువుతున్న విద్యార్థుల కు, తిరుపతి రాగా టెక్ సోర్స్ ప్రవేట్ లిమిటెడ్ వారి ఆధ్వ ర్యంలో నిర్వహించినట్లు, కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగ దీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాప్ లో, రాగా టెక్ సోర్స్ ప్రవే ట్ లిమిటెడ్ ప్రతినిధి జి.కార్తీక్ పాల్గొన్నట్లు, బి.టెక్, మెకానిక ల్ విభాగ విద్యార్థులు 120 మంది పాల్గొన్నారన్నారు. ఈ వర్క్ షాప్ లో సి.ఎన్.సి. మెషీ న్ ను, ఇండస్ట్రియల్ అప్లికేష న్స్ విద్యార్థులకు అవగాహ న కల్పించారని తెలిపారు. సి. యస్.సి మెషీన్స్ పై, అవగాహ న పెంపొందించుకుని, వాటిపై పనిచేయడం, నేర్చుకోవటం వ లన, డిజైనింగ్, మాన్యుఫ్యా క్చరింగ్ రంగాలపై అవగాహన కలుగుతుందని తెలిపారు. త ద్వారా వారి ఉద్యోగ అవకాశా లు పెరుగుతాయని, ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కొని, ఉత్పత్తులను ఆభివృద్ధి చేయవచ్చని తెలిపారు. బి.టె క్ విద్యార్థులు ఈ వర్క్ షాప్ కు, హాజరవ్వటం ఎంతో ఉప యోగకరమని, ఉద్యోగ అవకా శాలు మెరుగు పడటానికి, ఈ వర్క్ షాపు దోహద పడుతుం దని, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్. లక్ష్మితులసి పేర్కొన్నారు. ఈ వర్క్ షాపునకు యం. సురేష్ బాబు, పి రాంబాబు లు కన్వీ నర్లుగా వ్యవహరించారు.

# అధిక ధరలతో కూల్ డ్రింక్స్ విక్రయాలు.!

**ఎమ్మార్పీ ధరల కంటే రూ5 నుండి 10 రూపాయల వరకు అదనంగా విక్రయాలు.**

**బస్టాండ్ సమీపంలో ఉన్న కూల్ డ్రింక్స్ ఇష్టానుసారంగా విక్రయాలు.**

**వినియోగదారులకు గడప దాటితే చల్లగా గొంతులో పడాల్సిందే -అరికట్టాల్సిన అధికారులు ఎక్కడ**




**పెన్ పవర్, కంభం సెప్టెంబర్ 20**

గడప దాటితే చల్లగా గొంతులో పడాల్సిందే. వినియోగదారులను ఆసరా చేసుకొని అధిక ధరలకు కూల్ డ్రింక్ షాపుల వారు విక్రయాలు చేస్తున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే రూ 5 నుండి 10 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. వాటర్ బాటిల్ నుండి ఎలాంటి కూల్ డ్రింక్స్ అయినా అదనపు దారాలు చెల్లించి కొనాల్సిందే. ప్రశ్నించే హక్కు లేదు . కంభం బస్టాండ్ సమీపంలో అనేక కూల్ డ్రింక్స్ షాపులో అధిక ధరల తో కూల్ డ్రింక్స్ విక్రయాలు చేస్తున్నారు. అడిగే వారు లేరు ప్రశ్నించే వారు లేరు ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతున్నారు .అదనంగా చెల్లించి కొనాల్సిందే గత 15 రోజులుగా ఎండలు తీవ్రంగా ఉండటంతో అనేకమంది ప్రయాణికులు అవసరానికి వీటిని ఆశ్రయించక తప్పడం లేదు. అరికట్టాల్సిన అధికారులు ఎక్కడ. మొక్కుబడిగా తనిఖీలు చేసి వెళు న్నారు కానీ వీరిని పసి కట్టలేక పోతున్నారు. ఇంటికి ఎవరైనా అతిథులు వచ్చినా టీ కాఫీ ల తర్వాత ఎక్కువగా ఇచ్చేది కూల్ డ్రింక్స్ మాత్రమే. కూల్ డ్రింక్స్ వాడకం భారీగా పెరిగింది .దీంతో వ్యాపారులు ఆసరా చేసుకొని అంతకంతకు పెంచేస్తున్నారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు అంతా కూల్ డ్రింక్స్ తెగ తాగేస్తున్నారు .అవసరాన్ని బట్టి కొనక తప్పడం లేదు. ఇలాంటి అవకాశాన్ని వ్యాపారులు దర్జాగా సొమ్ము చేసుకొనడంపై అధిక ధరలపై అనేకమంది పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దాడులు నిర్వహించి అధిక ధరలను అరికట్టాలని అనేకమంది వినియోగదారులు కోరుతున్నారు.

## వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయల విరాళం బట్టు విద్యాసంస్థల యాజమాన్యం




**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయల విరాళం అందించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల చైర్మన్ బట్టు రమణారెడ్డి పట్టణంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జునడిగ్రీ కళాశాల యాజమాన్యం దాతృత్వం చాటుకున్నారు. వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయలను కళాశాల చైర్మన్ బట్టు రమణారెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డిలు యర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకి శుక్రవారం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏరువా మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, బట్టు రమణారెడ్డి తనయుడురిత్విక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన మండల స్థాయి బాల బాలికల క్రీడా పోటీలు

**స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహణ.**

**కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూలు క్రీడా మైదానంలో అండర్ 14 ,అండర్ 17 విభాగంలో స్పోర్ట్స్ గేమ్స్ పోటీలు.**

**పోటీలలో పాల్గొన్న మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు.**

**మండల స్థాయిలో విజేతలైన క్రీడాకారులను నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక.**

**ఈనెల 21న గిద్దలూరులో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు.**




**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో గొప్ప క్రీడాకారులుగా తీపి దిద్దాలనే లక్ష్యంతో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. కొమరోలు మండలంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడలు నిర్వహించారు. విద్యార్థులను అండర్ 14 ,అండర్ 17 విభాగాలుగా విభజించి వారికి వాలీబాల్ ,కో కో, కబడ్డీ, బ్యాడ్మింటన్ ,చెస్, యోగా, తదితర పోటీలతోపాటు వివిధ రకాల అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఆ పోటీలలో పాల్గొనేందుకు కొమరోలు మండలంలోని కొమరోలు, అల్లినగరం, రాజుపాలెం, తాటిచెర్ల మోటు లలోగల ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులతో పాటు రాజుపాలెంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థినిలు వారి ఉపాధ్యాయుల తో కలిసి తరలి వచ్చారు. మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ,ప్రభుత్వ హైస్కూలు వ్యాయామ ఉపాధ్యాయుడు కే విజయకుమార్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు చెందిన పిఈటిలు సీనియర్ క్రీడాకారులు బాలబాలికలను అండర్ 14 అండర్ 17 భాగాలుగా విభజించి క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కొర్ర కాశయ్య ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు అశ్విని కుమార్ పలు పాఠశాల ఉపాధ్యాయులు, కొమరోలు మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు ,బొర్ర వెంకటరత్నం తదితరులు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు .అనంతరం నిర్వహించిన అన్ని రకాల క్రీడలు, అథ్లెటిక్స్ పోటీలలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు .అయితే ఉదయం 9 గంటలకు ప్రారంభం కావలసిన క్రీడా పోటీ ఆలస్యంగా ప్రారంభం కావడంతో ఎండలో నిలబడిన విద్యార్థులలో ఇద్దరు బాలికలు అస్వస్థ గురై పడిపోయారు. వారికి ఉపాధ్యాయులు సపర్యలు చేశారు. ఆ తర్వాత వారు కోలుకొని ఆటలలో పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సంక్షోభంలోనూ సంక్షేమం అందించింది కూటమి ప్రభుత్వమే

## -ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు.



**భట్టిప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అనే ప్రజల చేత అనిపించుకుంటుంది కూటమి ప్రభుత్వమేనని మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన బహిరంగ సభకు నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఎ,పి డి.వై పి రెడ్డి అధ్యక్ష వహించారు. సభ కార్యక్రమానికి ముందుగా ఇంటింటికి వెళ్లి వంద రోజుల ప్రభుత్వం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు 100 రోజుల ప్రభుత్వం చాలా బాగుంది అన్నారు.ఇంకా గ్రామంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు వివరించారు. త్వరలోనే అవన్నీ పూర్తి చేస్తామని నక్కా ఆనందబాబు హామీ ఇచ్చారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరులో మొదలు పెట్టామన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని నమ్మి కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చి బ్రహ్మాండమైన మెజార్టీ ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని జగన్మోహన్ రెడ్డి దుర్వినియోగం చేశాడు కాబట్టే ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకే పరిమితం అయ్యాడు.అవినీతిచేసి,దోచుకోవడం తప్పితే గత ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. ప్రజలకు మంచి చేయకపోతే ప్రజలు ఎలా బుద్ధి చెప్తారో జగన్మోహన్ రెడ్డిని చూసి నేర్చుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలల్లో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి పోయింది. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు.రాష్ట్ర యువతకి భవిష్యత్తు ఏంటో తెలియదు.గంజాయికి అలవాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నకిలీ మద్యం అమ్మి వేల కోట్లు దోసేశారు. పేదవాడు చిన్న ఇల్లు కట్టుకోవడానికి కూడా ఇబ్బందులు గురయ్యేలాగా ఇసుక పాలసీ తెచ్చారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నాణ్యమైన మద్యం తక్కువ ధరలకు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఉచిత ఇసుక పాలసీ అమలు చేశాం,పెన్షన్ రూ 4వేలు చేశాం,ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ వంద రోజుల్లో బ్రహ్మాండమైన పరిపాలన అందించమన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ సభలో రేపల్లె ఆర్డీవో హేలా షారోన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వూసా రాజేష్, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాకా శేషుబాబు,గ్రామ పార్టీ అధ్యక్షుడు మోటూరు పుణ్య శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ బొజ్జ రవి, జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి, తహసిల్దారు మేకా శ్రీనివాసరావు, ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖర్,ఈవో పి ఆర్ డి టి ఊహారాణి, ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ,పలు గ్రామాల కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు, అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





### ఇది మంచి ప్రభుత్వం... కార్యక్రమాన్ని గణపవరంలో ప్రారంభించిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 20**

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా వంద రోజుల పాలనలో ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైన నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు, స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు గణపవరం గ్రామంలో ప్రారంభించిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు లు,వార్డులలో ఇంటింటికి వెళ్లి మంచి ప్రభుత్వం అనే స్టికర్ని ఇంటింటికి మన ప్రభుత్వం గురించి వివరిస్తూ వారి గోడలకు అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామానికి చెందిన కూటమి నాయకులు. తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం దొంగ అరెస్ట్..



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 20**

నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో గత నెల 22న బైక్ దొంగిలించిన యువకుడిని నాదెండ్ల పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ జి. పుల్లారావు తెలిపిన వివరాల ప్రకారం.. గణపవరంలో నివాసం ఉండే శ్రీనివాసరావు తన బైక్ ఇంటి ముందు ఉంచి చిలకలూరిపేటలోని ఓ వేడుకకు వెళ్లి రాత్రి ఇంటికి వచ్చిన సమయంలో ఇంటి ముందు పెట్టిన వాహనం కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్ లో బాధితుడు శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారని. ఆ ఫిర్యాదు ఆధారంగా అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్న సమయంలో గణపవరం కుప్పగంజి వాగు సమీపంలో నివాసం ఉండే అంకమ్మ అనే అతని వద్ద పోలీసులు సదరు బైక్ స్వాధీనం చేసుకున్నట్లు నాదెండ్ల ఎస్సై పుల్లారావు వివరించారు

## బాలకృష్ణ రెడ్డి నగర్‌లో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన డిఎస్పి పి శ్రీధర్

### సరైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలు 4 ఆటోలు స్వాధీనం





**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 20**

కావలి రెండవ పట్టణ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని బాలకృష్ణారెడ్డి నగర్, తుఫాన్ నగర్, ఇంద్రనగర్,ప్రాంతాలలో డి.ఎస్.పి పి. శ్రీధర్ శుక్రవారం ఉదయం ఐదు గంటలకు నలుగురు సిఐలు, తొమ్మిది మంది ఎస్సైలు,ఏఎస్ఐ లు హోంగార్డు లతో కలిపి మొత్తం 88 మంది పోలీస్ సిబ్బందితో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం డి.ఎస్.పి పి శ్రీధర్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని ప్రతి ఇల్లు కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. నిర్వహించిన ఈ కార్డెన్ సెర్చ్ లో సుమారు పత్రాలు లేని 40 బైకులు 4 ఆటోలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాలకు వాహన యజమానులు సరైన పత్రాలు చూపించి పోలీస్ స్టేషన్ కు వచ్చి తీసుకెళ్లొచ్చు అని తెలిపారు. అలాగే ఈ కార్డన్ సెర్చ్ కొనసాగుతూ ఉంటుందని,ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగిన, గంజాయి అక్రమ రవాణా మరియు అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు ఉంటే ప్రజలు పోలీసులకు తెలపాలని, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపుతామని వారు తెలిపారు. కావలి పట్టణ మరియు డివిజన్ ప్రాంత ప్రజలు ప్రశాంతంగా ఉండాలని తమకు కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీసులకు తెలపాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థితిలో ఉండాలని యువత అనుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదని యువత దేశానికే వెన్నుముకని ప్రతి ఒక్కరు కూడా మంచి అలవాట్లు అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం... కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన పై ప్రజలకు అవగాహన..





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 20**

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా వంద రోజుల పాలనలో ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైన నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు, స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికి వెళ్లి మంచి ప్రభుత్వం అనే స్టికర్ని ఇంటింటికి మన ప్రభుత్వం గురించి వివరిస్తూ వారి గోడలకు అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరీముల్లా. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి. సీనియర్ మహిళా నాయకురాలు మిరియాల రత్నకుమారి తెలుగు మహిళ అధ్యక్షురాలు అమరా రమాదేవి. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు. తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజారుద్దీన్. ఆళ్ల సీతారామి రెడ్డి. ముల్లా కరిముల్లా. తోట బ్రహ్మస్వాములు. తెల్లబాటి రవి. నాగపూర్ణ.ఒంటి పులి వెంకట్. శివరావు. తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు . వివిధ హోదా లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి ప్రసాదంలో నెయ్యి కల్తీపై విచారణ జరపాలి...

### తిరుమల పవిత్రతకు భంగం కలిగించారు....

### వైసీపీ పాలనలో హిందు దేవాలయాలపై దాడులు.

### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 20**

కోట్ల మంది భక్తులు పరమపవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదంలో వినియోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కలియుగ వైకుంఠనాథుడి మహాప్రసాదమైన లడ్డూ తయారీలో వైసీపీ ప్రభుత్వం కక్కుర్తికి పాల్పడటం దారుమన్నారు. గుజరాత్ కు చెందిన ఎన్‌డీడీబీ కాఫ్ లిమిటెడ్ సంస్థ చేసిన నిర్ధారణ పరీక్షల్లో నెయ్యిలో భారీగా కల్తీ జరిగినట్లు వెల్లడైందని చెప్పారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన పరమ పవిత్ర క్షేత్రంలో జరిగిన తప్పిదం ఏదైనా అది ఎంత మాత్రం సమర్ధనీయం కాదన్నారు.

**వైసీపీ పాలనలో హిందుదేవాలయాలపై దాడులు...**

అధికారంలో ఉన్న సమయంలో వైసీపీ హిందూ మతాన్ని, హైందవధర్మాన్ని కించపరిచేలా వ్యవహరించారని బాలాజి గుర్తు చేశారు. అప్పట్లో . హిందువుల మనోభావాలు మంటగలిపి.. నిబంధనలు, ఆచారాలు, సంప్రదాయాలు గాలికొదిలేయటం వైసీపీ పాలనలో నిత్యకృత్యంగా మారాయని పేర్కొన్నారు. నాడు వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో వరుసగా హిందు దేవాలయాల మీద దాడులు జరిగాయని పేర్కొన్నారు. అంతర్వేది రథం కాలిన అంశం%లల% విజయవాడ దుర్గగుడి రథం నుంచి వెండి సింహాలు మాయం కావడం విజయనగరం జిల్లాలో రామతీర్థంలో కోదండ రాముని విగ్రహాన్ని అపవిత్రం చెయ్యడం వంటివి వైసీపీ హయాంలోనే జరిగాయన్నారు. . తిరుమల పవిత్రతకు భంగం కలిగించారని,, తిరుమల కొండపై పారిశుధ్యం నుంచి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కూడా నాశనం చేశారని ఆరోపించారు. దేవుని ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని విమర్శించారు. వైసీపీ అధికారంలో ఉండగా తిరుపతి లడ్డూ ప్రసాదం నాణ్యత నాసిరకంగా తరాయిెందని భక్తులు పెద్ద ఎత్తున ఆఱోపణలు గుప్పించారని, అందుకు కారణమేంటో ఇప్పుడు బయట పడిందన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం







**పెద్దదోనాల పెన్ పవర్ సెప్టెంబర్ 20**


మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు సమాచార హక్కు చట్టం -2005 పైన వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు, గ్రామ స్థాయి అధికారులకు మరియు రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ చట్టం ఉద్యేసం అధికార ఎంత్రాంగం లో పా రదర్శకత, జవాబు దారి తనం తీసుకురావడం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వం కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించడం, పరిమిత ద్రవ్యవనరులను సమర్ధవంతంగా వినియోగించటం. గురించి చెప్పడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ నాసర్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం లో దరఖాస్తు రుసుము ఎలా చెల్లించాలి, చట్ట పరిధిలో సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కిన్నెర శాంతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో సెక్షన్ 5(1)మేరకు ఉంటారు. సమాచారం కొరకు సమాచారం తెలిపే బోర్డు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఈ చట్టాన్ని రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ఉపయోగించుకొని ఎలాంటి సమాచారాన్ని అయినా పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల స్థాయి అధికారులు అయినా మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ ,హోసింగ్ ఏఈ శంకర్, ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది ప్రసన్న , గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యన సహకులు, రైతులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి ఏఎంసి యారావ శ్రీనివాసులు

## ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి









**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 20**

మండలంలోని మోపాడు గ్రామం నందు ఇరిగినేని ఘాట్ వద్ద శుక్రవారం ఎమ్మెల్యే కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు ,నివాళులు అర్పించినరు. అనంతరం ఇరిగినేని తిరుపతి నాయుడు విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమోపాడు గ్రామంలో నర్సులనాయుడు లక్ష్మమ్మ దంపతులకు జూలై 1 1937 న జన్మించారు. ఆయా విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు భావాలతో రాజకీయ రంగప్రవేశం చేసారు. సర్పంచ్‌గా, సమితి అధ్యక్షునిగా, ఎమ్మెల్యేగా అనేక పదవులను అలంకరించారు. ఆయన నాటి కమ్యూనిస్టు నేత గుజ్జుల యల్లమందారెడ్డికి శిష్యులు. ఆయన భార్య లక్ష్మమ్మ 1959లో మోపాడు సర్పంచ్ గా గెలిచారు. ఆయన 1964 లో సర్పంచ్ గా ఎన్నికై 16 యేండ్లకు పైగా సేవలందించారు. 1981 లో సమితి అధ్యక్షునిగా గెలుపొందారు. 1882 లో తెలుగుదేశం పార్టీ లో చేరి జిల్లా అధ్యక్షునిగా భాధ్యతలు నిర్వహించారు. 1987లో కాంగ్రెస్‌పార్టీలో చేరి, ఆపార్టీ జిల్లా అధ్యక్షునిగా నియమితులయ్యారు. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో కాశిరెడ్డిపై ఇరిగినేని గెలిచారు. ఆ తర్వాత 1994 ఎన్నికల్లో ఇరిగినేనిపై కాశిరెడ్డి విజయం సాధించారు. తరువాత 1999, 2004 ఎన్నికల్లో రెండు దఫాలు వరుసగా ఇరిగినేని ఎమ్మెల్యేగా గెలుపొందారు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, అమీర్జాన్, దారపనేని కొండబాబు, షేక్ గౌస్ బాషా (నబిసా), అడుసు మళ్ళీ ప్రభాకర్, గుర్రం వెంకటేశ్వర్లు, మెడబల్లి వెంకట్రావు, రాయుడు, కావిటి సుబ్బయ్య.

# ప్రభుత్వం అభివృద్ధిని పరిగెత్తిస్తుంది



**పెనుమంట్ర, పెన్ పవర్,సెప్టెంబర్-20:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిని పరిగెత్తిస్తుందని బట్లమగుటూరు సర్పంచ్ బయ్యే సుగుణమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద 100 రోజుల పరిపాలనకు గాను "ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుగుణమ్మ కరపత్రాలు పంపిణీ అనంతరం మాట్లాడుతూ గత ఎన్నడూ లేని విధంగా కేవలం కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలోనే ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయి అన్నారు. ఎం పీ డీ వో పద్మజ మాట్లాడుతూ ప్రభుత్వ 100 రోజుల పాలనలో చేసిన అభివృద్ధి పథకాలు పెన్షన్లు పెంపు, అన్న క్యాంటీన్లు రైతుల బకాయిలు చెల్లింపు,మెగా డీఎస్సీ, విజయవాడను ముంచిన బుడమేరు ముంపు బాధితులకు ఆదుకున్న తీరు గురించి ప్రజలకు వివరించారు. మండల తెలుగుదేశం నాయకులు బుల్లి రామిరెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కేంద్రం నుంచి పంచాయతీకి నిధులు వేస్తే వెంటనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ డబ్బులు పంచాయతీ నుంచి దారి మళ్లించే వారిని పంచాయతీ సర్పంచుల వ్యవస్థను నాశనం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీపతి రాజు, సెక్రటరీ సుబ్బలక్ష్మి, పంచాయతీ వార్డు మెంబర్స్ తెలుగుదేశం అధ్యక్షులు జంగం చిట్టియ, జనసేన అధ్యక్షులు బయ్యే బాలాజీ, బిజెపి అధ్యక్షులు పేర్రాజు, తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి గంటా శ్రీను, నాయకులు జక్కం శెట్టి శ్రీను, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 1లక్ష 42 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావుకు అందజేసిన గంటా కృష్ణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 20:**జనసేన పార్టీ తాళ్లపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ ద్వారా విజయవాడ వరద భాధితులకు కలెక్ట్ చేసిన 1 లక్షా 42 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకి అందజేయడమైనది. ఈ సందర్భంగా గంటా కృష్ణ మాట్లాడుతూ తాడిపూడి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు నా పిలుపు మేరకు వరద బాధితులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాల జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కూడా వరద బాధితులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. వీరందరికీ పార్టీ తరపున, నా తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. గంటా కృష్ణ రూ.25,000,బత్తుల సూర్యచంద్రరావు రూ.5000, గొంతు విష్ణు రూ.10,000, ఆటపాకల శ్రీనివాస్ రూ.5000, గర్రే వెంకన్న దొర రూ.5000, యాండ్ర వెంకటేశ్వరరావు రూ.5000 నామా గంగాజలం రూ.5000, తిరుమలశెట్టి రామమూర్తి రూ.5000, వర్రే మణికంఠ రూ.5000, సత్యదేవ అండ్ మహాదేవ టైల్స్ రూ.5000, గంటా కృష్ణ ఒకానొక స్నేహితుడు రూ.10,000 తదితరులు వరద బాధితులకు ఆర్థిక సాయం దాతృత్వం చాటుకున్నారు. అదేవిధంగా మండలంలోని జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కాకర్ల సురేష్ రూ.5000, అవుడు కృష్ణ రూ.5000, అయితం మణికంఠ రూ.5000, బరిగంటి శ్రీను రూ.5000, దేవన సత్యనారాయణ రూ.15,000, నామన చిన్న బూరయ్య రూ.5000, ఏసులంక తాతారావు రూ.5000 తదితరులు వరద బాధితులకు ఆర్థిక సాయం చేసి దాతృత్వం చాటుకున్నారు.

# కూటమి వంద రోజుల పాలన అత్యద్భుతం

## ప్రజల్లో అభద్రతాభావం తొలగింది ఎమ్మెల్యే



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 20**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసిందని, వంద రోజుల పాలన అత్యద్భుతమని కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం,అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ శుక్రవారం కావలి పట్టణంలోని 26వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళుతూ కరపత్రాలు అందజేశారు. వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజల్లో అభద్రతా భావం తొలగిపోయిందని, స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. ఏరోజుకొస్తాయో తెలియని ఉద్యోగుల, పెన్షన్‌దారుల జీతాలు ఠంఛనుగా ఒకటినే జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛన్ స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందజేత కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. అన్న క్యాంటీన్లకు అయిదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలి తీర్చుతూ కళకళలాడుతున్నాయన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనం సాగుతుందన్నారు. ఈ వంద రోజుల్లో పంచాయతీలకు కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాలు ప్రకటించిందని, అందులో ఒక్కో హామీని వడివడిగా అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. డిఎస్సీ ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే విజయవాడ వరద బాధితులకు సత్వర సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ డిఈ సాయి రామ్, కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, జ్యోతి బాబు రావు, పోతుగంటి అలేఖ్య, గంగినేని వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేన నాయకులు పొబ్బా సాయి విఠల్, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# జీవామృతం తయారీ,ఉపయోగాలు



**వై రామవరం, పెన్ పవర్,సెప్టెంబర్ 20:** రైతులకు జీవామృతం తయారీ విధానం దాని ఉపయోగాలను బండి గడ్డ గ్రామస్తులకు శుక్రవారం వ్యవసాయ అధికారులు వివరించారు. ప్రకృతి వ్యవసాయం నార్త్ కోస్టల్ రీజియన్ అధికారులు ప్రకాష్,హేమ సుందర్ క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సందర్శనలో భాగంగా గులి రాగి పంటలు, ఏటీఎం మోడల్స్, ఏ గ్రేడ్ మోడల్స్ పర్యవేక్షణ జరిగిందని తెలిపారు. జీవామృతం తయారీ, ఉపయోగాలు, జిల్లేడు ద్రావణం తయారీ, ఉపయోగాలు రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఈ ఫీల్డ్ సందర్శన కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఉషారాణి, డిఎల్ఎంపి శ్రీనివాస్, మండల ఇన్చార్జి రామాంజనేయులు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు.





**ముమ్మిడివరం, పెన్ పవర్ సెప్టెంబర్ 20:**ఇది మంచి ప్రభుత్వం అంటూ శుక్రవారం నాడు కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలపై ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లి, తాళ్లరేవు మండలం జార్జిపేట గ్రామాలలో ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు )లాంచనంగా ప్రారంభించారు. ముందుగా సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రగతిని వివరించారు. మెగా డిఎస్సీ, అన్నా క్యాంటీన్ , పింఛన్ల పెంపు, లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు , 1వ తేదీనే పింఛన్లు మరియు వరదలలో సమయంలో చేసిన సహాయక చర్యలు, ఆర్థిక సహాయం వంటి మంచి కార్యక్రమాలు చేసారు . త్వరలో ఒక్కొక్క హామీ అమలు దిశగా ముందడుగు చేస్తుందని అన్నారు. దీపావళికి హామీ ఇచ్చిన ఉచిత గ్యాస్ సైలెండరు పథకాన్ని ప్రారభించనున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సంక్షోభం లోను సంక్షేమం సాధించి మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలచేత అనిపించుకుందని దాట్ల సుబ్బరాజు గారు అన్నారు. అనంతరం ఇటింటికి తిరుగుతూ ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన మంచిని కరపత్రాలు పంచి వారికి వివరించడం జరిగింది.

# వైభవంగా గణేష్ నిమజ్జనం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా స్థానిక సింహ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమం కనులపండువగా నిర్వహించారు. తీన్మార్ డబ్బులు, బుట్ట బొమ్మలు, విచిత్ర వేషాధారణ, డిజె సౌండ్లతో గ్రామ ఉత్సవం ఘనంగా జరిగింది. తొలుత గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, ఉప సర్పంచ్ ప్రసాద్ రెడ్డి,జనసేన నాయకులు కర్రీ లక్ష్మణ రెడ్డి, కొనకల్ల హరినాథ్, వైసీపీ నాయకులు నల్లమిల్లి విజయ్ ఆనంద్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎస్సీ కాలనీలో 20 ఏళ్లగా గణేష్ ఉత్సవాలు సింహ యూత్ నిర్వహించడం హర్షణీయమన్నారు. స్వామి వారి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని దేవుని ప్రార్థించారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింహం యూత్ మారిశెట్టి తారక రామాంజనేయులు, అలమండ రణదీర్ సింహ, బర్రె వంశీ, కొల్లి అంజి, అలమండ సమరసింహ, దుర్గారెడ్డి, పట్నాల రమణ తదితరులు ఉన్నారు. అర్చకులు ఏలూరి జగదీష్ స్వామివారికి నిత్య పూజలు నిర్వహించారు.

# మంచి ప్రజా ప్రతినిధి బొలిశెట్టి

## ఎమ్మెల్సీ వంక ఉవాచ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 20:**మంచి ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అన్నారు. తాడేపల్లిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ వంక మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే చాలాకాలంగా తెలుసన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి పనిచేయాలన్నారు మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశంలో లేవనెత్తి అంశాలు నమోదు చేసుకుని వాటి నివేదికను ఎంపీటీసీలకు అందజేయాలన్నారు. 2029 వరకు తాను ఎమ్మెల్సీగా ఉంటానన్నారు. తనకు కేటాయించి నిధులు మండల అభివృద్ధికి కేటాయిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాలు తెలిపారు. పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని సర్పంచులకు అధికారం లేవని తెలిపారు జగన్ కాలనీలో కూడా కనీస సౌకర్యాలు లేవని విమర్శించారు గ్రామానికి సంబంధం లేకుండా కాలనీ నిర్మించారని తెలిపారు పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు కేటాయించారని సర్పంచికి గౌరవం ఇచ్చిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు ప్రజా సేవకులుగా ఉండాలని వాలంటీర్ వ్యవస్థ వల్ల అన్ని ప్రభుత్వ శాఖలు నిర్వీర్యమైపోయాయని తెలిపారు మాజీ జడ్పీ చైర్మన్ బాపిరాజు పదవిలో ఉండగా అన్ని పంచాయతీలకు సౌకర్యాలు కల్పించారని తెలిపారు సర్పంచులు ఎంపీటీసీలు మరల అధికారం పొందడానికి పనిచేయాలని కోరారు తాను కౌన్సిలర్ గా మున్సిపల్ చైర్మన్ గా ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానని తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం అప్ ల్యాండ్ డెల్టా కలిసి ఉండటంవల్ల నిధులు కేటాయింపులో వ్యత్యాసం వస్తోందని తెలిపారు. ఎర్ర కాలువకు గండ్లు పడిన అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇంకా పాత పరిస్థితుల నుండి బయటకు రాలేదని వారు తీరు మార్చుకోకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.